



# విజయభాను





విశాఖపట్నం, శనివారం 14-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 210 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పెట్టుబడులకు ఏపీలో అపార అవకాశాలు

- సుస్థిర వృద్ధి లక్ష్యంగా ముందుకు
- సింగపూర్ పర్యటనలో టోనీ బ్లెయిర్‌తో చంద్రబాబు భేటీ
- కొత్త రాష్ట్రం ఎలా ఉంది?
- ఎటువంటి విజన్‌తో ముందుకు వెళ్తున్నారు?
- నవ్యాంధ్ర గురించి ఆరా తీసిన బ్రిటన్ మాజీ ప్రధాని



సింగపూర్: సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు... బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ నిర్వాహకుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒకప్పటి తన హైదరాబాద్ సందర్శనను, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఓ గ్రామాన్ని పరిశీలించిన వైనాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. కొత్త రాష్ట్రం ఎలా ఉందని అడిగి వివరాలు తెలుసుకున్నారు. చంద్రబాబు నాయకత్వంలో కొత్త రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్న తీరు తనకు తెలుసునని టోనీ పేర్కొన్నారు తరువాయి 2లో

## మోదీ ఏం సమాధానం చెప్తారు?



### రాహుల్ శరసంధానం

న్యూఢిల్లీ : బీజేపీపై నిరసనల తీవ్రతను కాంగ్రెస్ ఉద్ధృతం చేస్తోంది. కథువ, ఉన్నావ్ అత్యాచారాల కేసుల నేపథ్యంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ఢిల్లీలోని తరువాయి 2లో

## సకల మానవాళి శ్రేయస్సే విద్య పరమార్థం

- ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాల ప్రారంభం
- విద్యాబోధనలో సమూల మార్పులు రావాలి
- మాతృభాషలో స్వేచ్ఛగా భావాలను పంచుకోవాలి
- అనంతరం కంప్యూటర్ ప్రయోగశాల ఓపెనింగ్
- ఆర్‌ఓఆర్ వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీరు
- అధ్యాపకులు ఆదర్శవంతంగా నిలవాలి
- ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



విశాఖపట్నం: మానవ శ్రేయస్సే విద్య పరమార్థమని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా పాఠశాలలో ఉన్న వివేకానందుని విగ్రహానికి నమస్కరించి పక్కనే ఒక కదంబ వృక్షాన్ని నాటారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ప్రయోగశాలను ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సమకూర్చిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు యోగ సాధన, శాస్త్రీయ నృత్యాలను తిలకించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మాతృభాషలో స్వేచ్ఛగా భావాలను పంచుకోవడం సాధ్యపడుతుందన్నారు. తెలుగు వచ్చిన వారికి ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ భాషలను నేర్చుకోవడానికి తెలుగు ఉపకరిస్తుందన్నారు. విద్యా విధానంలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆచార్య బి.ప్రసాద రావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రారంభించడం తరువాయి 2లో

## రికార్డు సమయంలో ఇంటర్ ఫలితాలు

**62 శాతం ఉత్తీర్ణత -- బాలికలు 67 శాతం, బాలురు 57 శాతం**

**వైవియస్ మూర్తి ఆడిటోరియంలో ప్రథమ ఇంటర్ ఫలితాలు విడుదల**

**మొదటి మూడు స్థానాల్లో కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలు**

**ప్రభుత్వ కళాశాల ఉత్తీర్ణతలో విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి**

**ఇక గ్రేడింగ్ పద్ధతి అమలవుతుంది -- మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం: ముందుగా ప్రకటించినట్లే ఇంటర్మీడియట్ ఫలితాలను రికార్డు సమయం 24 రోజులలో వెల్లడించామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఏయూ వైవియస్ మూర్తి ఆడిటోరియంలో మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. గురువారం రెండవ సంవత్సరం ఫలితాలను విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో 4,78,621 మంది మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరుకాగా 2,95,891 మంది 62 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. కృష్ణా జిల్లా 75 శాతం, పశ్చిమ గోదావరి 67 శాతం, గుంటూరు 65 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలా సాధించాయని తెలిపారు. 2,36,918 మంది బాలికలకు 1,57,552 మంది పాస్ కాగా 2,41,703 బాలురకు 1,38,339 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, బాలికలు 67 శాతం, బాలురు తరువాయి 2లో



## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానం



**ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఘాజీ'**
**రెండో భాగంలో 'బాహుబలి'**
**మరణానంతరం శ్రీదేవికి అవార్డు**

న్యూఢిల్లీ : 65వ జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డులను ఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో అధికారికంగా ప్రకటించారు. జ్యూరీకి నాయకత్వం వహిస్తున్న దర్శకుడు శేఖర్ తరువాయి 2లో



## 'పట్టు' పట్టిన భారత్

వార్త 8 పేజీలో

17 స్వర్ణాలు, 10 రజతాలు, 12 కాంస్య పతకాలు




## అగ్రిగోల్డ్ కాదు.. బాబు గోల్డ్



హైదరాబాద్ : అగ్రిగోల్డ్ బాధితులకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. అగ్రిగోల్డ్‌ది 4వేల కోట్ల రూపాయల కుంభకోణం అని.. వేల కోట్లు కాజేయడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని.. అగ్రిగోల్డ్‌ని బాబు గోల్డ్‌గా మార్చారంటూ ఏద్దేవా చేశారు. దీనిపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని బొత్స డిమాండ్ చేశారు. గురువారం వైఎస్సార్ సీపీపై విమర్శలు చేసిన కుటుంబరావుకు అగ్రిగోల్డ్‌తో ఏం సంబంధం ఏంటని, ఆయన ఏమైనా ప్రాణాళికా సంఘం ఉపాధ్యక్షుడా.. లేక తెలుగుదేశం అధికార ప్రతినిధా? అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి అడుగడుగునా వారిని మోసం చేశారని మండిపడ్డారు. 1100 కోట్ల రూపాయలను విడుదల చేసి 16 లక్షల కుటుంబాలను ఆదుకోలేరా అంటూ ప్రశ్నించారు.

ఇప్పటి వరకూ 20 లక్షల కుటుంబాల్లో 200 కుటుంబాల పెద్దలు ప్రాణాలు కోల్పోయారని, బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం అందులోనే దోచుకోవాలని చూస్తోందంటూ బొత్స మండిపడ్డారు. కేసు కోర్టులో ఉండగా ఈనెల 3న అర్ధరాత్రి అమర్ సింగ్, సుభాష్ చంద్రలను సీఎం చంద్రబాబు ఎందుకు అర్ధరాత్రి కలిశారని ప్రశ్నించారు. 1300 కోట్ల రూపాయలు కేటాయిస్తే 80% బాధితులకు ఊరట లభిస్తుందని చెప్పారు. బాధితుల మీద సానుభూతి ఉంటే, న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఉంటే 1300 కోట్ల రూపాయలు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. పుష్కరాలకు కోట్లు ఖర్చు చేసిన బాబు, 20 లక్షల బాధిత కుటుంబాల్లో 18 లక్షల కుటుంబాలకు న్యాయం చేసేందుకు తరువాయి 2లో



# సీఎం చంద్రబాబు కృషి అమోఘం

- వార్డు కమిటీ సమావేశం
- అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- 37వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంకల అప్పారావు



కంచరపాలెం : తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నేల నాలుగు చెరగుల వ్యాపింప జేసిన ఘనత దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుకు దక్కుతుందని గ్రేటర్ విశాఖ 37వ వార్డు టిడిపి అధ్యక్షుడు గంకల అప్పారావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఇందిరానగర్-3లోగల తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అప్పారావు ముందుగా అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పులమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిని కొనియాడారు. ప్రత్యేక హోదా మరియు, రైల్వే జోన్, విభజన హామీలు, విషయమై నడుం బిగించి కృషి చేయాలని ఆయన పిలుపు మేరకు చేపట్టే ప్రతీ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఇకముందు జరగబోయే శ్రీ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ జయంతి వేడు కలు వార్డులో ఘనంగా నిర్వహించాలని ప్రతీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గీతం ఎన్‌సిసి కేడెట్‌కు అరుదైన అవకాశం

## ఖజికిస్తాన్ యూత్ ఎక్స్ఛేంజ్‌కు ఎంపిక

విశాఖపట్నం : ఈ ఏడాది మే నెల 13 నుంచి 26వ తేదీ వరకు భారత ప్రభుత్వం తరపున ఖజకిస్తాన్ లో జరిగే యువ సమ్మేళనంలో పాల్గొనే అరుదైన అవకాశం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి యువరాజ్ సింగ్‌కు లభించింది.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా బిటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న యువరాజ్ సింగ్ ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొన్నాడు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుంచి రిపబ్లిక్ డే పెరేడ్‌కు హాజరయిన ఎన్‌సిసి కేడెట్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన యువరాజ్ సింగ్‌ను ఎన్‌సిసి డైరక్టర్ జనరల్ కార్యాలయం (న్యూఢిల్లీ) వ్యక్తిగత ఇంటర్వ్యూ నిర్వహించి ఖజకిస్తాన్ లో జరిగే యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికచేసింది. ధేశం మొత్తం మీద 14 మంది ఎన్‌సిసి కేడెట్‌లు ఈ కార్యక్రమానికి ఎంపిక కాగా వారిలో తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం గీతం విద్యార్థికి దక్కిందని గీతం



ఎన్‌సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ బి.శ్రీనివాస రావు తెలిపారు. కాగా విద్యార్థి ఎంపిక పట్ల విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శవరామకృష్ణ ,రిజస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అభినందించారు.

# రేపే నూకాలమ్మ అమ్మవారి గుడి వద్ద అన్నసమారాధన

భీమునిపట్నం: భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాల్లో బాగంగా ఈ నెల 15 అనగా ఆదివారం మధ్యాహ్నం బారీ ఎత్తున అన్నసమరాధన నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య పూజారులు చౌదరి. సత్యరాజు, చౌదరి.నాగ వెంకటేష్‌లు తెలిపారు. ఈ అన్నసమరాధన భక్తుల సహాయ,సహకారాలతో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా పంజాబ్ నేషనల్ బ్యాంకు వార్షికోత్సవ వేడుకలు

పిఠాపురం : పంజాబ్ నేషనల్ బ్యాంకు 124వ వ్యవస్థాపక దినోత్సవం సంధర్భంగా పంజాబ్ నేషనల్ బ్యాంకు పిఠాపురం బ్రాంచ్‌లో ఖాతాదారుల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ వీరస్వామి మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బ్రాంచ్ మేనేజరు బ్యాంకు యొక్క చరిత్ర మరియు బ్యాంకు సాధించిన ఘనతను వివరిస్తూ బ్యాంకు దేశీయ వ్యాపారం 10 లక్షల కోట్లు దాటిందని వివరించారు. ఖాతాదారులు వారి బ్యాంకు సర్వీసులపై వారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా పంజాబ్ నేషనల్ బ్యాంకు పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి 80 లీటర్ల కెపాసిటీ కలిగిన వోల్ట్స్ వాటర్ కూలర్‌ను బహుకరించారు. ఈ సమావేశములో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హరిబాబు, అడిషనల్ మేజిస్ట్రేట్ దివ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హరిబాబు మాట్లాడుతూ కోర్టు కక్షిదారులు, సిబ్బంది సౌకర్యార్థం బ్యాంకు వారు వాటర్ కూలర్ ఏర్పాటు చేసినందుకు పంజాబ్ నేషనల్ బ్యాంకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ విశాఖ దక్షిణం, 29వ వార్డులో అచ్చియమ్మపేట ప్రభుత్వ పాఠశాల సమీపంలో ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించారు.

# టీఎస్సార్ ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యుడు డాక్టర్ టి. సుబ్బరామి రెడ్డి సేవా పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంచార వైద్యశాలల ద్వారా 876 మందికి ఉచిత వైద్య సేవలందించారు. నగరంలోని పరదేశిపాలెం, శాంతిపురం, బురుజుపేట, అబిద్‌నగర్, గోపాలపట్నం, రజక కాలనీ, ఎన్‌టి. కాలనీ, కాకర్లోవ, ముచ్చెర్ల, లక్ష్మీదేవిపురం తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

# అప్పన్న హుండీ ఆదాయం 48 లక్షల 76 వేలు



సింహాచలం: సింహగిరిపై వెంచేసియున్న సింహాద్రి నాధునకు భక్తులు భక్తితో సమర్పించిన వివిధ కానుకలు లెక్కింపు కార్యక్రమం సింహగిరిపై జరిగింది. దేవస్థానం ఈఓ కె.రామ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 13 రోజు లకు గాను భక్తుల సమర్పించిన బంగారము 0.057.800 గ్రాములు, వెండి 4.200.000 గ్రాములు, నగదు రూపములో 48,76,095 లక్షల రూపాయలు సమర్పించగా సింగపూరు డాలర్లు 4, ఆస్ట్రేలియా డాలర్లు 5, యూ ఎస్ ఏ డాలర్లు 29, యూ ఏ ఈ దీరామ్స్ 110, సౌదీ రియద్స్ 20, కతర్ రియద్స్ 2, మలేషియా 17, ఒమాన్ 11 సమర్పించారు. ఈ లెక్కింపు కార్య క్రమంలో ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్, ఇతర దేవస్థాన సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

ఆలమూరు : మండల పరిధి నర్సిపూడికి చెందిన నాగదేవర సూర్యప్రకాశరావు అదృశ్యమైనట్లు అతని భార్య పద్మజ ఆలమూరు పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఫైనాన్స్ వ్యాపారం చేసే తన భర్త సూర్యచంద్ర ప్రకాశరావు ఈ నెల 9వతేదీన ఉదయం మండపేట లైన్‌కు వెళ్లినట్లు అప్పటి నుండి తిరిగి రాలేదని, బంధువుల ఇళ్లకు కూడా రాలేదని అతని భార్య ఫిర్యాదులో వివరించారు. దీనిపై ఆలమూరు ఎస్.ఐ. పి.దొరరాజు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

**టెండరు ప్రకటన**

**గ్రామ పంచాయతీ కార్యాలయం - బోడసకుర్రు**

తూర్పుగోదావరి జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ ఏరియాలో యీ దిగువ షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు ది.20-04-2018వ తేదీన పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు వేసిన టెండరు మధ్యాహ్నం గం.1.00ల వరకూ స్వీకరించబడిన అదేరోజు సాయంకాలం గం.3.00ని.లకు హాజరైన టెండర్లుదార్లు సమక్షములో టెండర్లు తెరవబడును. సకాలములో రాని టెండరు ధరావత్తులు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

| వ.నెం. | పని వివరములు | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1. | 2018-19 సం॥రంనకు గ్రామ పంచాయతీ ఏరియాలో 2(రెండు) పర్యాయం రోడ్లు శుభ్రం చేయుటకు(ఒక నెలలో) | రూ.500-00 |
| 2. | 2018-19 సం॥రంనకు ప్రజారోగ్య మందులు సప్లైయి చేయుట | రూ.200-00 |
| 3. | 2018-19 సం॥రంనకు మంచినీటి సరఫరా విడి భాగములు సప్లయి చేయుట | రూ.200-00 |
| 4. | 2018-19 సం॥రంసకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట | రూ.100-00 |

బోడసకుర్రు
10-04-2018

కట్టా సత్యబాబ్
కార్యదర్శి, గ్రామ పంచాయతీ
బోడసకుర్రు, అల్లవరం మండలం
తూ.గో.జిల్లా


సత్యమేవ జయతే
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
వికలాంగుల (దివ్యాంగ్‌జన్) సాధికారత శాఖ
భారత ప్రభుత్వం

# దీన్‌దయాళ్ డిజేబుల్డ్ రిహాబిలిటేషన్ స్కీమ్ (DDRS)లో సవరణ

వికలాంగుల (దివ్యాంగ్‌జన్) సాధికారత శాఖ, భారత ప్రభుత్వం సంబంధిత స్టేక్ హోల్డర్ల సమన్వయంతో వివిధ పథకాలు / కార్యక్రమాల ద్వారా వికలాంగుల సాధికారత కోసం మరియు సంఘటితం చేయడానికి కృషి చేస్తోంది. ఈ రంగంలోని ప్రభుత్వేతర సంస్థల పాత్ర మరియు సామర్థ్యాన్ని గుర్తిస్తూ దీన్‌దయాళ్ డిజేబుల్డ్ రాహాబిలిటేషన్ స్కీమ్ (DDRS) అనే పేరు గల పథకాన్ని డిపార్ట్‌మెంట్ అమలు చేస్తోంది. దీని క్రింద త్వరితగతిన ప్రమేయం, ప్రత్యేక విద్య, సామాజిక మద్దతు మొదలైన రంగాలలో వికలాంగుల పునరావాసానికి స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం కల్పించబడుతోంది.

**ఈ పథకం ఇప్పుడు సువ్యవస్థీకరించబడి, గణనీయంగా ఆర్థిక సాయం పెంచబడింది. ఈ సవరించిన పథకం 1 ఏప్రిల్, 2018 నుంచి అమలులోకి వచ్చింది. సవరించిన పథకం యొక్క ముఖ్యాంశాలు దిగువ ఇవ్వబడినవి :**

a) ఆర్థిక సహాయం కల్పించబడే మోడల్ ప్రాజెక్టులు :-

I. పూర్వ పాఠశాల మరియు త్వరితగిన ప్రమేయం మరియు శిక్షణ

II. దిగువ తెలిపిన వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు :

ఎ. బుద్ధిమాంధ్యం

బి. వినికిడి మరియు మూగ వైకల్యం

సి. అంధత్వం

III. సెరిబ్రల్ పాల్సీ గల బాలల కోసం ప్రాజెక్టు

IV. కుష్ఠువ్యాధి నుండి స్వస్థత పొందిన వ్యక్తులకు పునరావాసం

V. మానసిక వైకల్యం గల వ్యక్తులకు చికిత్స మరియు నియంత్రణకు సంబంధించిన మానసిక - సామాజిక పునరావాసానికి హాఫ్ వే హోమ్.

VI. గృహ ఆధారిత పునరావాసం మరియు గృహ నిర్వహణ.

VII. సామాజిక ఆధారిత పునరావాస కార్యక్రమం

VIII. దృష్టి లోపం గలవారికి కేంద్రాలు మరియు

IX. సామాజిక వనరుల అభివృద్ధి

b) ప్రాజెక్టు సిబ్బంది యొక్క గౌరవ వేతనం రేట్లతో సహా పథకం యొక్క వ్యయ ప్రమాణాలు ప్రస్తుతం ఉన్న రేటు కంటే 2.5 రెట్లకు పెంచబడినవి.

c) ప్రాజెక్టు అమలు ఏజెన్సీలు (ఎన్జీవోలు) వ్యయ ప్రమాణాల ఆధారంగా లెక్కించబడిన మొత్తంలో 90 శాతానికి హక్కు కలిగి ఉంటాయి. అయితే "స్పెషల్ ఏరియాల" సందర్భంలో (పథకంలో పేర్కొనబడినవి) 100% అనుమతించబడును.

d) లభించే మౌలిక సదుపాయాలకు లోబడి లబ్ధిదారుల సంఖ్యలో ప్రతీ ఏటా పెరుగుదలలో పరిమితి ఉండదు.

e) అమలు చేసే ఏజెన్సీల సౌకర్యార్థం మొత్తం పథకం వెబ్-పోర్టల్ (e-anudaan, www.ngograntsje.gov.in) ద్వారా అమలు చేయబడుతోంది. దరఖాస్తులు ఈ పోర్టల్ ద్వారా మాత్రమే స్వీకరించబడి ప్రాసెస్ చేయబడతాయి.

f) దరఖాస్తుల ప్రాసెసింగ్ మరియు రాష్ట్ర ప్రభుత్వంచే సిఫార్సులు పంపడం సరళీకృతం చేయబడినవి.

పథకం మార్గదర్శక సూత్రాల వివరాలు డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ www.disabilityaffairs.gov.inలో లభిస్తాయి.

అండర్ సెక్రటరీ (DDRS)
5వ అంతస్తు, పండిట్ దీన్‌దయాళ్ అంత్యోదయ భవన్, సిజీవో కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003.
davp 38117/11/0006/1819

# విజయభాను

## సంపాదకీయం

### లైంగిక దాడులు అమానుషం

ఉత్తర్రపదేశ్‌లో, జమ్ములో లైంగికదాడి ఘటనలను, పరిణామాలను గమనిస్తే చట్టం న్యాయం, నీతి నియమాలు లేని వ్యవస్థలోకి ప్రయాణిస్తున్నామా అనే ఆందోళన కలుగుతున్నది. తనపై లైంగికదాడి జరిగిందనీ, నేరస్థుడిపై చర్య తీసుకోవాలని ఒక యువతి గొంతెత్తి అరిచినా పోలీసు యంత్రాంగం పట్టించుకోలేదంటే ఇంకా ఏ కాలంలో ఉన్నట్టు? జమ్ములో ఒక ఎనిమిదేండ్ల బాలిక లైంగికదాడికి బలైపోతే దీనిపై చార్జిషీటు దాఖలు చేయడానికి న్యాయవాదుల నుంచి అవరోధాలు ఎదురవడమేమిటి? ప్రభుత్వం పెడదోవ పడితే ఇవాళ్ళ కాకపోతే, రేపయినా బాగు చేయవచ్చు. కానీ సమాజంలో విలువలు హరించుకపోతే బాగుపరుచడం అంత సులభం కాదు. ఉత్తర్రపదేశ్‌లో ఘనత వహించిన ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చట్టబద్ధ పాలన కు తీవ్ర విఘాతం కలిగిందనే ఆరోపణలు వస్తున్నాయి. అసలే ఉత్తర్రపదేశ్‌లో గూండా రాజ్యానికి పెట్టింది పేరు. గతంలో ములాయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్టబద్ధపాలన ఉండాలనే డిమాండ్ ప్రబలంగా వ్యక్తమైంది. ఇప్పుడు ఇంకా అంతకన్నా దారుణంగా ఆదిత్యనాథ్ పాలనపై ఆరోపణలు వస్తున్నాయి. షామ్లి, ముజఫర్‌నగర్, సహరన్ పూర్, బాఘ్‌పత్ మొదలైన జిల్లాల్లో లెక్కలేనన్ని ఎన్‌కౌంటర్లు జరిగాయి. అధికార పార్టీకి చెందిన నిందితులపై కేసుల ఉపసంహరణ కూడా సాగుతున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే జరిగితే ఇక నేరస్థులకు చట్టం పట్ల గౌరవం ఎట్లా ఉంటుంది? ఉత్తర్రపదేశ్‌లో పోలీసు యంత్రాంగం దాదాపు ఏడాదికాలంగా లైంగికదాడి కేసులో నిందితుల పక్షం వహిస్తున్న తీరు దిగ్ర్భాంతికరంగా ఉన్నది. బీజేపీకి చెందిన శాసనసభ్యుడు కుల్దీప్ సింగ్, ఆయన సోదరుడు తనపై లైంగికదాడి చేశారని గతేడాది ఏప్రిల్ నాలుగవ తేదీన ఒక యువతి ఆరోపించింది. పోలీసులు ఆమెకు భద్రత కల్పించి, కేసుపై దర్యాప్తు సాగించాల్సింది. కానీ ఐదు రోజులలో ఆమె అపహరణ జరిగింది. ఆమె కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత దాదాపు పది రోజులకు ఆమెను కోర్టులో ప్రవేశపెట్టారు. పదిరోజుల పాటు బం దీగా ఉన్న ఆమె, తనపై తీవ్ర ఒత్తిడి వచ్చినందు వల్లనే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయలేదని చెప్పింది. ఆమె ఢిల్లీకి మకాం మార్చిన తరువా త ఎమ్మెల్యేపై, ఆయన సోదరుడిపై చర్య తీసుకోవాలని అదే పనిగా ముఖ్యమంత్రికి, పోలీసు అధికారులకు లేఖలు రాసింది. కానీ ఎమ్మెల్యే అరెస్టు కాకపోగా, బాధితురాలి తండ్రిపైనే గూండాల దాడి చేశారు. బాధితురాలి తండ్రిని మారణాయుధాలు కలిగి ఉన్నాడనే ఆరోపణ తో పోలీసులు నిర్బంధించారు. ఎమ్మెల్యేపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలనే డిమాండ్‌తో బాధితురాలు ముఖ్యమంత్రి కార్యాలయం ముందు ఆత్మాహత్యా ప్రయత్నం చేసింది. ఈ డిమాండ్ నెరవేరకపోగా, ఆమె తండ్రి పోలీసుల నిర్బంధంలోనే మరణించాడు. కుల్దీప్‌సింగ్, ఆయన సోదరుడిపై ఇప్పటికే క్రిమినల్ కేసులు ఉన్నా యి. అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే బలగం కక్షకట్టిన నేపథ్యంలో, బాధిత కుటుంబం ఏడాదిగా ఎంతో వ్యథను అనుభవిస్తున్నది. ఆ యువతిపై ఎమ్మెల్యే లైంగికదాడి చేశాడా లేదా అనేది న్యాయస్థానం విచారించి తీర్పు ఇస్తే కానీ తేలదు. కానీ ఒక యువతి లైంగికదాడి జరిగిందని ఆరోపిస్తే, నిందితుడు అధికార పార్టీకి చెందిన శాసన సభ్యుడు అయినప్పటికీ, అధికార యం త్రాంగం నిష్పాక్షికంగా వ్యవహరించాల్సింది. పరోక్షంగా దుండగులకు సహకరిస్తూ వేధింపులకు గురిచేయడం చట్టబద్ధ పాలనను ప్రశ్నార్థకం చేస్తున్నది. జమ్ములోని లైంగికదాడి ఘటన ఎంత దారుణమో, దానిపట్ల కొందరు బుద్ధిజీవులు వ్యవహరిస్తున్నతీరు అంతకన్నా దుర్మార్గంగా ఉన్నది. బాకెర్వాల్ అనే సంచార జాతికి చెందిన ఎనిమిదేండ్ల బాలిక తమ గుర్రాలను మేపడానికి ఆరుబయటికి పోయింది. దుండగులు ఆమెను అపహరించి, సామూహిక అత్యాచారం జరిపి, గొంతు నిలిపి హత్య చేయడమే కాకుండా, తల ను బండరాయితో చితక్కొట్టారు. ఈ లైంగికదాడి చేసిన వారిలో పోలీసులు కూడా ఉన్నారు. పసి బాలికపై లైంగికదాడి జరిపిన తీరు చూస్తే వీళ్ళు మనుషులేనా అనిపిస్తుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కేసు నమోదు చేశారు కానీ ఆధారాలను మాయం చేయడానికి ప్రయత్నం జరిగింది. హతురాలిది ఒక మతమైతే, నేరస్థులది మరో మతం! న్యాయం జరుగడానికి సహకరించ వలసిన జమ్ము బార్ అసోసియేషన్ చార్జిషీటు దాఖలు కాకుండా అడ్డుపడ్డది. న్యాయవాదులకు చార్జిషీటులో లోపం ఉందనిపిస్తే, న్యాయస్థానంలో నిందితుల తరపున వాదించవచ్చు కానీ చట్టబద్ధ ప్రక్రియకు అవరోధం కలిగించడమేమిటి? బాలికపై లైంగికదాడి జరిగితే నిక్కచ్చిగా ఖండించడానికి బాదులు మతం కోణంలో చూసే స్థాయికి సమాజం పతనమైంది.

ఉద్యాన వన పరిశోధనలను

# సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : ఉద్యానవన శాఖ పరిశోధనలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని పీలా గోవింద సత్య నారాయణ పిలుపు నిచ్చారు. శుక్రవారం పట్టణంలో వివి రమణ రైతు భారతిలో జరిగిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆర్టీ కల్చర్ యూనివర్సిటీ పరిశోధన విస్తరణ సలహా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసింగించారు. పరిశోధనా కేంద్రాన్ని ఈ ప్రాంతంలో నెలకొల్పడం వలన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, జిల్లా కూరగాయల రైతులు, పండ్ల రైతులు, పూల తోటల రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కొత్త వంగడాల ఆవిష్క రణలకు కృషిచేయాలని శాస్త్రవేత్తలను కోరారు. పార్వతీపురంలో ఆడపిల్లలు పాలిటెక్నిక్ కళాశాలలో విద్యన భ్యసిస్తున్నారని అటువంటి పాలిటెక్నిక్ కళాశాల అనకాపల్లిలో ఏర్పాటుకు కృషి చేస్తారన్నారు. రైతులలో పంటలు పట్ల విస్తృత అవగాహన కల్పిం చాలని కోరారు.

ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాన్ని ప్రారభించారు. తెగుళ్ల నివారణ నూతన వంగడాలను, తెలియజేసే పుస్తక ఆవిష్కరణ చేపట్టారు. ఆర్టీ కల్చర్ యూని వర్సిటీ గౌరవ సభ్యుని హోదా తో ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు బివికె భగవన్, జె. దీలిప్ బాబు, ఆర్‌వీఎస్ రెడ్డి ఉద్యాన వన శాఖాధికారిణి, మాధవి, పాల్గొన్నారు.

# మానవ శ్రేయస్సే విద్య పరమార్థం

## ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

ఆంధ్రాయూనివర్శిటీ : మానవ శ్రేయస్సే విద్య పరమార్థమని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా పాఠశాలలో ఉన్న వివేకానందుని విగ్రహానికి నమస్కరించి పక్కనే ఒక కదంబ వృక్షాన్ని నాటారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ప్రయోగశాలను ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సమకూర్చిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు యోగ సాధన, శాస్త్రీయ నృత్యాలను తిలకించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మాతృభాషలో స్వేచ్ఛగా భావాలను పంచుకోవడం సాధ్యపడుతుందన్నారు. తెలుగు వచ్చిన వారికి ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ భాషలను నేర్చుకోవడానికి తెలుగు ఉపకరిస్తుందన్నారు. విద్యా విధానంలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు.

పాఠశాల కరస్పాండెంట్ ఆచార్య బి.ప్రసాద రావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రారంభంలో ఎం.వి.వి.ఎస్ మూర్తి, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌లు అందించిన రూ 20 లక్షల నిధులతో పాఠశాలకు నాంది పలికామన్నారు. ఇటీవల ఎంపీ కె.హరి బాబు అందించిన రూ 40 లక్షలతో అదనపు తరగతి గదులను నిర్మాణం పూర్తిచేసామన్నారు. ఐదు స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, 40 కంప్యూటర్లతో కంప్యూటర్ ప్రయోగశాల ఏర్పాటు చేసామన్నారు. లాభాపేక్ష లేకుండా పనిచేసే సేవా సంస్థగా తమ పాఠశాల నిలుస్తుందన్నారు. బోధనలో భాగంగా యోగాలను చేర్చామన్నారు. అడగకుండానే సహాయం అందించే వెంకయ్య నాయుడు అంటే తనకు ఎంతో గౌరవ మన్నారు. వ్యక్తిత్వం అంటే పరమగౌరవ మన్నారు.అనంతనం పాఠశాల తరపున ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడును సత్కరించారు. కార్యక్రమంలో మంత్రి చింతకాయల అయ్యన్నర పాత్రుడు, సుజయ క్రిష్ణ రంగారావు, ఎంపీ కె.హరి బాబు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ , శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు, వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, జెసి సృజన తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షాల కారణంగా జీడి రైతులు ఆందోళన

కొయ్యూరు : అకాల వర్షాల కారణంగా మండలంలో జీడి తోటలు కౌలు రైతులు లబోదిబోమంటున్నారు. గురువారం కురిసిన గాలివానకు మండలంలో పలు చోట్ల జీడితోటలు నేలకొరిగాయి. దీంతో రైతులు బాగా నష్టపోయామని అంటున్నారు. జీడిపిక్కలు ధర ఎక్కువ ఉన్నప్పటికి పిక్కలు చేతికి అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మండలంలోని చిట్టింపాడు, గుడ్లపల్లి, బూదరాళ్ల, కొయ్యూరు పలు చోట్ల గాలివానలు కురిశాయి.

# ప్రశంసలు అందుకున్న పాపాహోం విద్యార్థి



విశాఖపట్నం : సూర్యాభాగ్ దరి పోలీస్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పాపాహోం ప్రాంగణంలో పాపాహోం ద్వారా విద్యను అభ్యసిస్తున్న పాపాహోం విద్యార్థి బి. దేముడు ఇంటర్ ఆటో మొబైల్ ఇన్ ఇంటర్ ఒకేషనల్ కాలేజీలో 889 మార్కులు సాధించి కాలేజి యాజమాన్యం ప్రశంసలను పొందాడు. ఈ సంద ర్భంగా పాపాహోం అధ్యక్షులు పి. సత్య నారాయణ మరియు పాపాహోం కార్యదర్శి పి. వెంకటేశ్వరరావులు పాపాహోం విద్యార్థుల సమక్షంలో బి.దేముడుని పుష్ప గుచ్ఛంతో సత్కరించి ఘనంగా అభినందిచారు.ఈ సందర్భంగా పాపాహోం అధ్యక్షులు పి.సత్యనారాయణ మాట్లాడుతూ పాపాహోంలో ఆశ్రయంపొందుతున్న ప్రతి విద్యార్థి బాగ చదువుకొని ఉత్తములుగా రాణించాలన్నారు.

పాపాహోం కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు ద్వారా ఎ.పి.యస్.ఆర్.టి.సి. ఉన్నతాధికారి జి. సత నారాయణ బి. దేముడుకు రూ.1000/- నగదు బహు మతిని అందజేసి ప్రశంసించారు.

## కవి సమయం

### "అమ్మ"

అమ్మ - ఓలమ్మా!
అమ్మ - పుట్టిందమ్మా!
వద్దు - వొదంటే;
రావద్దు - పుట్టోదంటే;
మళ్లీ పుట్టిందమ్మా!
ఆడబిడ్డల వల్ల ఎన్నో!
అగచాట్లు - అవమానాలు పడే అమ్మ
మగబిడ్డల వల్ల ఎంతో!
మానసిక క్షోభ పడే అమ్మ
భర్త వల్ల తాపులు - కిల్లలు పడే అమ్మ
మళ్లీ ఆ బాధలు అనుభవించరారాదని
మళ్లీ ఆడజన్మ ఎత్తి పుట్టోదన్నా!
ఐనా!... ...॥అమ్మ॥
ఆడబిడ్డ అనగానే చెత్త కుండీలకు
బలిఔతున్న అమ్మ
యవ్వనదశకి రాగానే ప్రేమ పేరిట
యాసిడ్ దాడులకు గురిఔతున్న అమ్మ.
పెళ్లైయాకా! వరకట్న హింసలకు
బగ్నమౌతున్న అమ్మ.
దన దాహపు కోరలకు, ఇతర దేశాలకు
అమ్ముడైపోతున్న అమ్మ
మళ్లీ ఆ బాధలు అనుభవించరారదని
మళ్లీ ఆడజన్మ ఎత్తిపుట్టోదన్నా!
ఐనా!... ...॥అమ్మ॥
బోసినవ్వు నవ్వుతూ;
సృష్టికి - సృజననునేనే
పురుషునికి - ప్రకృతినేనే
బాధలు భరించే - భూదేవినినేనే
నీదనం కొండను - నేనే
నేనే పుట్టోదంటే ఎలా మరి అంది..
ఐనా!... ...॥అమ్మ॥

రచయిత
యల్.సిద్ధు
7702977293

# పంచాంగం

మాసం : చైత్ర ; తిథి : త్రయోదశి ఉ.7.49; ఉత్తరాభాద్ర రా.తె.3.42; మ.వ.12.49ల 2.28. | శనివారం 14-04-2018

a **మేషం** : రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు సదవకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన వెంచర్ల పట్ల ఏకాగ్రత అవసరం. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది.

b **వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. వ్యాపారాభి వృద్ధికి కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి.

c **మిథునం** : చేపట్టిన పనులలో ఓర్పు, పట్టుదల అవసరం. ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం.

d **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాలయాలను దర్శిస్తారు.

e **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచనలున్నాయి.

f **కన్య:** ఆస్తి వ్యవహారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. భాగస్వామిక చర్చల్లో కొత్త కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగిస్తుంది.

g **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యావసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. ఆకస్మిక ఖర్చులు, తప్పనిసరి చెల్లింపులవల్ల ఒకింత ఒడిదుడుకులు తప్పవు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి.

h **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం.

i **ధనుస్సు:** ఉద్యోగస్తులకు అధికారులతో సమన్వయం లోపిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. స్థిరాస్తి క్రయ విక్రయాల్లో పునరాలోచన అవసరం. నూతన పెట్టుబడులు, టెండర్లు అనుకూలిస్తాయి.

j **మకరం:** విద్యార్థులు నిరంతర కృషివల్ల అభివృద్ధి పొందుతారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి సోదరులతో ఒక అవగాహనకు వస్తారు. వృత్తుల వారికి, ఏజెంట్లు, బ్రోకర్ల శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు అనుకూలిస్తాయి.

k **కుంభం:** గృహంలో ఒక శుభకార్యానికి అనువైన వాతావరణం నెలకొంటుంది. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపులవల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. ప్రింటింగ్, బైండింగ్ పనివారలకు మందకొడిగా ఉంటుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలలో ఏకాగ్రత అవసరం. ఉద్యోగస్తుల కార్యదీక్ష, పట్టుదలకు అధికారుల నుంచి ప్రశంసలు లభిస్తాయి.

L **మీనం:** దైవదీక్షలు, సామాజిక సేవలపట్ల ఆసక్తి పెరుగుతుంది. వృత్తుల వారికి అన్ని విధాలా కలసిరాగలదు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు ఆశాజనకం. బ్యాంకింగ్ వ్యవహారాల ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వైద్యులు శస్త్రచికిత్స చేయునపుడు ఏకాగ్రత అవసరం.

# విశాఖ నగరాన్ని సుందరంగా ఉంచుకోండి

**వివాహాలు, వేడుకలకు చక్కనైన పెద్ద హాలు కాకతీయ కన్వెన్షన్ సెంటర్**

**విశాఖ వాసులకు వెంకన్న ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి**

**శ్రీనివాస కల్యాణంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

విశాఖపట్నం : నూతనంగా నిర్మించిన కాకతీయ సాంస్కృతిక, వివాహాది శుభ కార్యక్రమాల ఫంక్షన్ హాల్‌ను శుక్రవారం మద్దిలపాలెం వద్ద గల కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌ను ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు.



అనంతరం అదే హాలులో టిటిడి ఆధ్వర్యంలో జరిగిన శ్రీనివాస కల్యాణోత్సవాన్ని తిలకించారు. తదుపరి జరిగిన సభలో మాట్లాడుతూ వివాహాలు, వేడుకల కోసం ఎక్కువ హడావిడి చేసి ఆడంబరాలకు పోయి, వృధా ఖర్చులను చేయకూడదని, సంప్రదాయబద్ధంగా, వీలున్నంత తక్కవ మందిని ఆహ్వానించి, కార్యక్రమాలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. భవిష్యత్తులో విశాఖపట్నం ప్రపంచంలోనే శక్తివంతమైన, మేటియైన, సుంరమైన ప్రశాంతమైన నగరంగా మారనుందని, దీనిని ప్రజలంతా కాపాడుకోవాలని అన్నారు. ఎవరికి వారే స్వీయ నియంత్రణలో ఉంటూ మన శరీరాన్ని, ఇంటినీ, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.

విశాఖ వాసులకు శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వుండాలని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అయ్యన్నపాత్రుడు, సుజయ్‌కృష్ణ రంగారావు, పార్లమెంటు సభ్యుడు కంభంపాటి హరిబాబు, మాగంటి బాబు, శాసన మండలి సభ్యులు మాధవ్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, పలు శాసన సభ్యులు, ముఖ్య జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

## ప్రత్యేక హోదా సాధన కోసం టీడీపీ బైక్ ర్యాలీ

మాకవరపాలెం : ప్రత్యేక హోదా సాధన కోసం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో మాకవరపాలెం మండలంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం యువత ముందుకు రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రత్యేక హోదా సాధనే లక్ష్యంగా యువత పని చేయాలన్నారు. మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజి, కడప స్టీల్‌ప్లాంట్ వంటి హామీలన్ని వెంటనే కేంద్రం అమలు చేయాలన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా కోసం ఉద్యమాలు చేస్తామని అన్నారు. రాష్ట్రాన్ని కట్టుబట్టలతో విడదీశారన్నారు. ఈ కార్యక్రమంలో . మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, పిఆర్‌సిఎస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, నర్సీపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), మంత్రి తనయుడు చింతకాయల రాజేష్, టీడీపీ సీనియర్ నాయకులు రుత్తల వెంకటరమణ, వైస్ ఎంపిపి వబ్బలరెడ్డి వెంకటరమణ అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ మరామత్తులు చేపట్టాలి

అనకాపల్లి ..... మండలంసత్యనారాయణపురం , మూల పేటగ్రామం లొ ఉన్న వాటర్ ట్యాంక్ ను మరమ్మతులు ,పైపులు లీక్ లు ,వాటర్ టాప్ లు చేసి ప్రజల కు తాగునీరు అందించాలని ,పారిశుధ్యం మెరుగు పరచాలని ,ట్యాంక్ ను శుభ్రంచేయాలని డిమాండ్ చేస్తూ విఓఆర్వో అప్పలరాజు గార్కివినతిపత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కోన .లక్ష్మణ ,రేఖా సంతోష్ , ఎఐటియుసి నాయకులు ముఖ్వల పైడి రాజు , బిఎస్పీ పార్టీ నాయకులు సూది కొండ .మాణిక్యల రావు ,ప్రేమ్ జన దళ్ పార్టీ నాయకులు గంటాడ సత్తిబాబు ,మాజీ వార్డు మెంబర్ పంచ దార్ల సంజీవ్ ,గ్రామస్తులు సూరిబాబు ,రాము తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్లపై కేసు నమోదు

కొయ్యూరు : వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తామని కాంట్రాక్టలు పొందిన ఇద్దరు వ్యక్తులు నిధులు తీసుకొని నిర్మించకుండా ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు శుక్రవారం పోలీసులకు ఎంపిడిఒ జెజె.ఇమ్మానుయేల్ ఫిర్యాదు చేశారు.లోకవరపు నాగరాజు, ఎస్‌బి.పట్నం నాతవరం మండలం మండలానికి చెందిన మాడుగుల పద్మరాజు రూ.50వేలు మండల పరిషత్ అడ్వాన్స్‌లు పొంది ఇప్పటి వరకు మరుగుదొడ్లు నిర్మించకుండా నగదు తిరిగి చెల్లించకుండా ఉండటంతో కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు.

రోజుకి రూ. 25 మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004



ప్రత్యేక హోదాపై చేస్తున్న రిలే నిరాహారదీక్ష 7వరోజు ఇసుకతోట జంక్షన్ వద్ద 3,9,7,17 వార్డుల ఆధ్వర్యంలో జరిగింది. దీనికి వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభమై సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రత్యేక హోదా అవసరమని, ప్రభుత్వం వెంటనే తెలుగుదేశం ఎంపీలు రాజీనామా చేస్తే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, పతివాడ కనకరాజు, వాసుపల్లి యల్లాజి, నీలరెడ్డి, రమాదేవి, వెంకటలక్ష్మి, నైటమ్మ, రవణారెడ్డి, శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 41వ వార్డులో జివిఎంసి చలివేంద్రం ప్రారంభం



కంచరపాలెం: : జివిఎంసి 41 వార్డు పరిది ఊర్వశి కూడలి సుభాష్ నగర్ బస్సు స్టాప్ వద్ద జివిఎంసి జోన్ -4 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని టీడీపి 41 వ వార్డు అద్యక్షుడు పెంట కోట త్రినాధ్ రావు శుక్రవారం ఉదయం ప్రారంబించారు. కార్యక్రమంలో బాగంగా పలువురికి మాజిగా పంపిణీచేశారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు అదేశాలమేరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వేసవి కాలంలో స్థానిక ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వేసవికాలం పూర్తి అయినంత వరకు చలివేంద్రం కొనసాగిస్తామని జివిఎంసి ఇ .ఈ చిరంజీవి , ఎ .ఈ మణికుమార్ తెలిపారు. కార్యక్రమంలో టీడీపి వార్డు నాయకులు అజయ్ బాబు, నర్శింగరావు, నాగరాజు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## సనా సేవలు అద్భుతం

బారత ఉపరాష్ట్రపతి పర్సనల్ సెక్రటరీ యన్ .యువరాజ్




పరవాడ : మండలం లోని పరవాడ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సనా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన బయో టాయ్ లెట్లు ,ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం బారత ఉపరాష్ట్రపతి పర్సనల్ సెక్రటరీ ఎం.యువ రాజు, సనా చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ సంచిత గజపతి రాజు ,పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారణమూర్తి తో కలిసి ప్రారంభించారు ,ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ సంచిత గజపతి రాజు మాట్లాడుతూ సుమారు 40 పాఠశాలలో మా సంస్థ సేవలు విస్తరించామన్నారు ,ఈ సందర్బంగా సంచిత బాలికలు కు 'నేను శుద్ధి చేసిన నీళ్ళ నే వాడుతాను,నేను బయో టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుతానని,నాదేశం నాఇల్లు నా పాఠశాల ను శుభ్రఉంచుదామని పిలుపునిచ్చారు ఉపరాష్ట్రపతి పర్సనల్ సెక్రటరీ యువరాజ్ ,పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి మాట్లాడుతూ సన పౌండేషన్ సేవలను కోనియాడారు, ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి సత్య సాయి శ్రీనువాస్ ,పెందుర్తి నియోజక వర్గ ఇన్ చార్జి బండారు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైల జగన్నాధరావు ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు,పరవాడ తహాశీల్దార్ మల్లేశ్వరరావు ,ఈ వార్డు హేమ సుందర్ రావు ,వెలుగు ఎపిఎమ్ రంగారావు ఎమ్ ఈ ఓ సునీత,పరవాడ సర్పంచ్ చుక్కా రాము నాయుడు మండల తెలుగు దేశం పార్టి అధ్యాక్షులు బోండా సన్నిదేముడు ,పరవాడ జన్మభూమి కమిటి మెంబర్స్ రెడ్డి శ్రీనువాసరావు,పైల రామచంద్రరావు, వియ్యపుచిన్న బాలిక పాఠశాల హెచ్ ఎం జగన్నాధ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల విడుదల

రావికమతం : కొత్తకోట ఇంటర్ కళాశాలకు చెందిన విద్యార్థులు 59.69 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. 181 మందికి 108 మంది పాసయ్యారన్నారు. ఎంపిసి బి.నూకరాజు 941, బైపిసి డి.లిఖిత 884, సిఇసి ఎ.దేవి 759, ఎంఇసి టి.దివాకర్ 79, ఒఎఎస్(ఒకేషనల్) 29కి 21 మంది పాసయ్యారన్నారు. ఒఎఎస్ టి.పవన్‌కుమార్ 893 మార్కులు సాధించారని తెలిపారు. అదే విధంగా మరుపాక మోడల్ స్కూల్‌లోకు సంబంధించి 59 మందికి 47 మంది పాసయ్యారని మరుపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. కాలేజి టాపర్‌గా టి.గిప్తి, బైపిసి 953, గత ఏడాది కన్నా ఈ ఏడాది 5శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

# విశిష్ట ప్రసంగాలతో విజ్ఞానం

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు



ఫరూక్ రెహ్మాన్‌ను సత్కరిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు

ఆంధ్రాయూనివర్సిటీ : విశిష్ట ప్రసంగాలతో నూతన జ్ఞానం అందిపుచ్చుకోవడం సాధ్యపడు తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులకు వర్తమాన అంశాలపై విస్తృత అవగాహన కల్పించే విధంగా విశిష్ట ప్రసంగాలు నిలుస్తాయన్నారు. అనంతరం జాదాపూర్ విశ్వ విద్యాలయం గణిత విభాగ ఆచార్యులు ఫరూక్ రెహ్మాణ్ 'గెలా ఫ్టిక్ డాక్క్ మేటర్ అండ్ వార్మ్‌హెూల్స్' అంశంపై ప్రసంగించారు.

కార్యక్రమంలో విభాగ విశ్రాంత ఆచార్యులు డి.ఆర్.కె రెడ్డి, విభాగాధిపతి ఆచార్య ఎం.విజయ శాంతి, ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, వినుత తదితరులు పాల్గొన్నారు. అనంతరం విభాగం తరపున ఫరూక్ రెహ్మాన్‌ను రిజిస్ట్రార్ సత్కరించారు.

## జూనియర్ ఇంటర్ పరీక్షల్లో యానాం శ్రీసాయి జూనియర్ కాలేజ్ ప్రభంజనం

యానాం: 2017-18 విద్యా సంవత్సరం మార్చినెలలో జరిగిన జూనియర్ ఇంటర్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో శ్రీసాయి జూనియర్ కాలేజ్ విద్యార్థులు స్టేట్‌లెవెల్‌లో 10.0 గ్రేడులు 10మంది సాధించి, యానాం చరిత్రలోనే నిలిచిపోయే విధంగా విజయభేరి మ్రోగించారు.

ఎంపీసీ గ్రూపు నుండి 09మంది 10.0 గ్రేడులు, ఇద్దరు 9.8 గ్రేడులు, నలుగురు 9.6 గ్రేడులు, ముగ్గురు 9.5 గ్రేడులు సాధించారు.

బైపీసీ గ్రూపు నుండి ఒకరు 10.0 గ్రేడులు, ఇద్దరు 9.8 గ్రేడులు, ఒకరు 9.6 గ్రేడులు, ముగ్గురు 9.5 గ్రేడులు సాధించారు.

సిఇసి గ్రూపు నుండి ఇద్దరు 8.6 గ్రేడులు, ఇద్దరు 8.2 గ్రేడులు, ముగ్గురు 7.8 గ్రేడులు మరియు

ఎంఇసీ గ్రూపు నుండి ఒకరు 9.0 గ్రేడులు సాధించి యానాం రీజియన్ టాపర్స్‌గా నిలిచారు.

మొత్తం 222 మందికి గానూ 182 మంది విద్యార్థులు పాస్ అయ్యి అత్యధికంగా 82 పాస్ పర్సెంటేజ్‌తో విజయఢంకా మొగించారు. వీరిని కళాశాల ఛైర్మన్ నల్లం నాగబాబు, డైరెక్టర్ నల్లం రాము, ప్రిన్సిపాల్ ఎం.లోవరాజు, అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.

**10.0 గ్రేడులు సాధించిన విద్యార్థుల వివరములు**

మల్లిపూడి సత్యసాయిదేవి-10.0 (హాల్ టికెట్ నెంబర్ 1803138029); మందపల్లి కృష్ణశ్రీ అక్షయ-10.0 (1803138041); వాసంశెట్టి హాసిని లక్ష్మి-10.0 (1803137989); శింగంశెట్టి రత్నపూజిత -10.0 (1803137184); కొప్పాడి ధన హరిప్రియ-10.0 (1803137155); గీదా భాగ్యలక్ష్మిసాయి-10.0 (1803138068); తమిరి సత్య-10.0 (1803137175); తలాటం అభిషేక్-10.0( 1803136501; పాలేపు విష్ణుబాబు-10.0 (1803136816); డేగల వెంకట శశాంక్-10.0 (1803137063).

## రాజగోపురం నిర్మాణంలో అపశృతి : డ్రైవర్ మృతి





అనకాపల్లి : శ్రీ నూకాంబిక దేవస్థానం దేవాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం కాంక్రిట్ మిక్సింగ్ మిషన్ బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్ భాస్కర్ (35) కాంక్రిటు మిక్సింగ్ కింద పడి, అక్కడి కక్కడే మృతి చెందాడు. నూకాంబిక దేవాలయంలో 1 కోటి 89 లక్షలతో నిర్మాణ కార్యక్రమాలు జరుగు తున్నాయి. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా కాంక్రిట్ మిక్సింగ్ మిషన్‌తో కలిపిన పిక్కను వర్క్ జరిగిన దగ్గర, మిషన్ ద్వారా అన్‌లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మట్టి పెల్లలు విరిగిపోవడంతో పోవడంతో కాంక్రిట్ మిషన్ తిరిగబడింది. దింతో బయపడిపోయిన డ్రైవర్ మస్తాన్ ప్రాణాలు కాపాడుకోవడానికి దూకేసాడు. కాంక్రిట్ మిషన్ అతనిమీద పడిపోవడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ప్రమాద సంఘట తెలిసిన వెంటనే ఆలయ ఇవో సుజాత, దేశం నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, కాంట్రాక్టర్ కె. నాగేశ్వరరావు, ఆలయ సిబ్బంది, హుటా హుటీన 108 కి ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందాడు. ఈ సంఘటనపై కాంట్రాక్టర్ మాట్లాడుతూ మృతి చెందిన బాధితుడి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. దీనిపై తగిన దర్యాప్తు చేస్తామని ఈ సందర్బంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుజాత విలేకరులకు తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది.

## భాషాశాస్త్రాల అధ్యయనం అవశ్యం

ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

విశాఖపట్నం : భాషా శాస్త్రాల అధ్యయనం వలన సాహిత్యం, భాష అధ్యయనం అర్ధవంతంగా సాగుతుందని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ తీర్చిదిద్దిన 'వెంకయ్య- ద ప్రైడ్ ఆఫ్ తెలుగు' కవిత్వ సంపుటి పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.

పుస్తక రచయిత ఏయూ సాఫ్ట్‌స్కిల్స్‌ట్రైనర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కె.శాంతి లను ఉపరాష్ట్రపతి అభినందించారు.ఈ సందర్భంగా ఎం.వెకయ్య నాయుడు మాట్లాడుతూ పద్య రూపంలో పాఠ్యాం శాల బోధన చేయడం ఎంతో ప్రభావంతమైన మార్గంగా నిలుస్తుం దన్నారు. భాషాశాస్త్రం అధ్యాపకులకు అవసర మైన మెరుగైన బోధన నైపుణ్యాలను అందించడానికి ఉపకరి స్తుందన్నారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పిస్తూ అధ్యాపకులు బోధన జరపగలరన్నారు.డాక్టర్ కె.శాంతి ఈ సందర్భంగా ఒక పరిశోధ నాత్మక గ్రంధాన్ని ఉపరాష్ట్రపతికి ప్రధానం చేశారు. లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ సభ్యులు ఉపరాష్ట్రపతిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వ్యక్తిగత కార్యదర్శి ఎన్.యువరాజ్, డాక్టర్ ఆదిశేషు, బి.వి.కె చైతన్య, సి.ఎన్.ఎస్ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో రౌండ్‌టేబుల్ ఇండియా




విశాఖపట్నం: సామాజిక సేవలో భాగంగా రూ.1.30 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వైజాగ్ రౌండ్ టేబుల్-77 ఛైర్మన్ పేర్ల నవీన్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ విధమైన లాభాపేక్ష లేకుండా 1983 నుంచి విశాఖలో సంస్థ పనిచేస్తుందన్నారు. వైజాగ్, కొత్తవలస, పాడేరు, హుకుంపేట, బత్తిలి తదితర పరిసరాల్లోని పలు గ్రామాల్లో 20 పాఠశాలలను నిర్మించడంతో పాటు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ ఏడాదిలో ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వివిధ శ్రేణులకు చెందిన పది ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. శ్రీకాకుళం వృద్ధాశ్రమంలో సదుపాయల కల్పన, బత్తిలి పాఠశాలలో 5 తరగతులు, టాయిలెట్ నిర్మాణం, పాడేరు, అరుకు పాఠశాలల్లో 5 అదనపు తరగతులు నిర్మాణంతో పాటు రెండు టాయిలెట్ల నిర్మాణం, 5వేల ఎల్‌పీడీ సోలార్ వాటర్ హీటర్ ఏర్పాటు, హుకుంపేట పాఠశాలలో 7 అదనపు తరగతులు నిర్మాణం, విశాఖలోని పాఠశాలలకు 100 టేబుల్స్ సరఫరా, విజయనగరం లోని పాఠశాలలకు డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు వంటి పలు నిర్మాణాత్మక పనులను రూ.1.30కోట్ల వ్యయంతో చేపడు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైద్య విధానాలను ఉపయోగించడం ద్వారా అనారోగ్య సమస్యల నుండి విముక్తి లభిస్తుంది

రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ప్రకృతి వైద్య విధానాలను ఉపయోగించడం ద్వారా అనారోగ్య సమస్యల నుండి విముక్తి లభిస్తుందని రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 37వ అఖిల భారత ప్రకృతి చికిత్స సమ్మేళన్ న్యూఢిల్లీ మరియు గాంధీ ప్రకృతి వైద్య చికిత్సా కేంద్ర సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వనల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన కాలంలో మన భారతదేశంలో ప్రకృతి చికిత్సనే ఉపయోగించేవారన్నారు. కాలక్రమేణా మానవ జీవన విధానం మారిపోవడం, జంక్‌ఫుడ్‌లను తినడం ద్వారా మన శరీరంలో అధిక కొలస్ట్రాల్, రక్తపోటు లాంటి పలు రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయుర్వేదిక్, ప్రకృతి చికిత్సకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని, త్వరలో ఆయూష్ యూనివర్శిటీని ఏర్పాటు చేయనున్నదన్నారు. విశాఖలో ప్రకృతి సిద్ధమైన వాతావరణం, పరిసరాలు, సహజ వనరులు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఆదేశ్‌కుమార్ మిశ్రా, విమల్ మోడీ, డా.సత్యానంద్, డా.అహింశా, డా.పుష్పా భారతి, డా.శంభుదయాళ్ భారతి, డా.సింద్రూ, పలు రాష్ట్రాలకు చెందిన ప్రకృతి వైద్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

### 18న జాబ్‌మేళా

రోలుగుంట : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఈఒపిఆర్‌డి రామ్మోహనరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

# రాష్ట్రానికి అన్యాయం జరిగితే సహించేది లేదు : చింతకాయల విజయ్



మాకవరపాలెంలో మాట్లాడుతున్న విజయ్

మాకవరపాలెం ; కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తే ఊరుకునేదిలేదని, కేంద్రం మెడలు వంచైనా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కృషిచేస్తున్నారని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ అన్నారు. శుక్రవారం మండల టిడిపి అధ్యక్షులు రుత్తల శేషుకుమార్ ఆధ్వర్యంలో మాకవరపాలెంలో ప్రత్యేక హెూదా - ఆంధ్రుల హక్కు నినాదంతో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాకవరపాలెం మండలం శెట్టిపాలెం నుంచి మాకవరపాలెం ఆర్టీసీ కూడలి వరకూ భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారం ఏర్పాటుచేసిన టిడిపి శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. పార్లమెంట్, ప్రధానిమంత్రి ఇంటి వద్ద, ఢిల్లీలో టిడిపి ఎంపీలు చేపట్టిన ఆందోళన దేశం మెత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు చూసేలా చేసిందన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్రపన్ను తున్న వేళ ప్రతిపక్ష పార్టీలు సహకరించి, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయని విజయ్ మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్, తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్‌లను దెబ్బతీసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీకుయుక్తులు పన్నుతున్నాయన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో మంత్రి అయ్యన్నపాత్రుడు చేపడుతున్న అభివృద్ధిని చూసి కొంతమంది ఓర్వలేకపోతు న్నారన్నారు. భారీగా హాజరైన జనసందోహంతో రహదారులన్నీ పసుపుమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ వబ్బలరెడ్డి వెంకటరమణ, పీఏసీయస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, సోషల్‌మీడియా ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, రుత్తల వెంకటరమణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బైక్‌ర్యాలీలో భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

## అభివృద్ధి పథకాల అమలుపై ఉన్నతాధికారులతో మంత్రి మల్లాడి సమీక్ష

# గృహ నిర్మాణాలలో పుదుచ్చేరికి కేంద్ర అవార్డు



యానాం : పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక అభివృద్ధి పథకాల అమలుపై పుదుచ్చేరి ఉన్నతాధికారులతో ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సమావేశం నిర్వహించి సమీక్షించారు. శుక్రవారం ఉదయం మంత్రి కార్యాలయంలో పర్యాటక, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో చర్చించారు. యానాం మున్సిపల్ ఉద్యోగుల వేతనాలకు సంబంధించి రూ. 1 కోటి విడుదలచేయాలని మున్సిపల్ విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించిన రూ. 1.50 కోటిను వచ్చే బడ్జెట్‌లో విడుదల చేయాలన్నారు. మున్సిపాలిటీ నుండి యానాం ప్రజల స్వచ్ఛంద సేవసంస్థకు చెల్లించవలసిన బకాయి ఆరు నెలల నుండి రెండు నెలలకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. వచ్చే వారంలో విడుదలచేయనున్నారు. డంపింగ్ యార్డు వద్ద షెడ్‌లు, కాంపౌండ్‌వాల్ నిర్మాణం తదితర వాటిని నిర్మాణానికి రూ. 2 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సోమవారం అందచేయనున్నారు. డ్రైన్స్ తదితర వాటిని శుభ్రపరిచేందుకు రూ. 16 లక్షలతో ఒక యంత్రం స్వచ్ఛ భారత్ నుండి కొనుగోలుకు నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించవలసి ఉంది. మొక్కల పెంపకం నియోజకవర్గంలోని గోడలకు పెయింటింగ్స్ వేసేందుకు రూ. 5 లక్షలు కేటాయించనున్నారు. స్వచ్ఛ్ భారత్‌లో నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణం, కట్టుకున్నవాటికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించనున్నారు. ఈ నెలాఖరునాటికి ఇచ్చేందుక అంగీకరించారు.

నూతనంగా గృహనిర్మాణ లబ్ధిదారులకు ఇప్పటికే గృహాలు నిర్మించుకుంటున్నవారికి ఇవ్వవలసిన రెండవ విడత, మూడవ విడత రుణ బకాయిలను వెంటనే విడుదలచేయాలని మే 31 నాటికి నిధులు చెల్లించేందుకు అధికారులు నిర్ణయించారు. పుదుచ్చేరి హౌసింగ్ శాఖకు కేంద్ర అవార్డు దక్కిందన్నారు. 21న కేంద్రం నుండి ఈ అవార్డును అందుకోనున్నారు. గృహ నిర్మాణ పథకాన్ని అద్భుతంగా అమలుపరిచినందుకు సుమారు 10 వేలు గృహ నిర్మాణ పథకాలకు కేంద్రంనుంచి పుదుచ్చేరి, కారియకల్, మాహే, యానాం ప్రజలకు ఈ అవార్డు దక్కుతుందన్నారు. గత సంవత్సరంలో గృహ నిర్మాణ పథకంపై తీసుకున్న అంశాలు, అంచనాలు అమలుపరిచి అందులో పుదుచ్చేరికి ప్రథమ స్థానంలో నిలిచింది. సంబంధిత మంత్రి, అధికారుల కృషి ఫలితంగా అవార్డు లబించిందన్నారు. యానాం పర్యాటకరంగంలో మరింత అభివృద్ధి పరిచేందుకు ఐలాండ్ 3, 5 ప్రాంతాలకు నూతనంగా బోట్లను ఏర్పాటుచేసి దీనికి సంబందించి ప్రజా పనులశాఖ ద్వారా టెండర్లు పిలిచి పర్యాటక శాఖ నేరుగా కొనుగోలుచేయనున్నారు. సెంటర్ ఎసితో ఉన్న ఒక బోటుతోపాటు మరో రెండు బోట్లను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మే 1 నుండి విశ్రాంతి ఉద్యోగులకు ఆరోగ్యభీమా పథకం, అమలలకు సంబంధించి ఇప్పటికే గవర్నర్‌కు వివరించడం జరిగిందన్నారు. వచ్చేవారం గవర్నర్ అనుమతితో అమలుచేయడం జరుగుతుందన్నారు. సంవత్సరానిక 3.50 లక్షల రూపాయలకు సంబంధించి దేశం ఎక్కడైనా ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు.

# వైకాపా ప్రత్యేకహోదా దీక్షలు



భీమునిపట్నం: ప్రత్యేక హోదా కోసం వైకాపా నాయుకులు వరుసగా ఏడవ రోజు కూడా నిరసనలు కొనసాగించారు. తగరపువలస కూడలి వద్ద వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త అక్రమాని విజయనిర్మల అధ్యక్షతన రిలే దీక్షలు చేశారు. ఈ రోజు జిల్లా కార్యదర్శి అక్రమాని మంగరాజు 26,27 వార్డులు నాయుకులు కార్యకర్తలు సుమారు 50 మంది దీక్షలో కూర్చొన్నారు వీరికి నియోజకవర్గ సమన్వయ కర్త అక్రమాని విజయ నిర్మల, కాకర్ల పూడి.శ్రీకాంత్ రాజు పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. పెద్ద నాగమయ్య పాలెం పంచాయతీ నాయుకులు బొడ్డు.దుర్గారావు, పోలీస్, జీరు.పోలిరెడ్డి, వాసుపల్లి.అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు సుమారు 50 మంది బైక్ ర్యాలీగా వచ్చి దీక్ష శిభిరంలో సంఘీబావం తెలిపారు.

నగర వైకాపా మహిళా అద్యక్షురాలు గరికిన గౌరీ, అక్రమాని వెంకటరమణ, జీరు.వెంకటరెడ్డి, అల్లిపిల్లి. నర సింగరావు, వాసుపల్లి కొండబాబు, రఘునాథ రెడ్డి,బోని బంగారునాయుడు,జగ్గుపల్లి ప్రసాద్, వై.కా.పా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త. ప్రభాకర్ నాయుడు, గరికిన వెంకట్ లు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో స్ధానిక పంచాయతీ ఆఫీసు ఎదురుగా ఉన్న తాటాకిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన శుక్రవారం మూడు తాటాకిల్లు దగ్ధమై మూడు కుటుంబాలు వీధిన పడ్డాయి.ఈ హఠాత్పరిణామంతో భితిల్లిన స్ధానికులు మంటలు ఆర్పడానికి విశ్వప్రయత్నం చేసారు. ఇంతలో తుని నుండి వచ్చిన ఫైరింజన్ వచ్చి మంటలు అదుపు చేయడంలో ఘోర ప్రమాదం తప్పింది.

ఈ ప్రమాదంతో చెట్టిబత్తుల.లక్ష్మి, పలిమ. అర్జయ్య, కొత్తపల్లి.లక్ష్మీల కుటుంబాలు కట్టుబట్ట లతో నిర్రశయులయ్యారు. ఇంట్లోని బిరువాలు, బట్టలు, నగదు కూడా అగ్నికి ఆహుతై తిరని విషాదాన్ని మిగిల్చాయి.

ఈ ప్రమాదంలో సుమారుగా రూ. 2 లక్షల వరకు అస్ధి నష్టము సంభవించినదని స్ధానికులు చెబుతున్నారు. విఆర్వో శ్రీను ఘటనా స్ధలాన్ని పరిశీలించి ఆస్ధి నష్టాన్ని అంచనా వేసారు. ఈ ప్రమాదంలో స్ధానిక పంచాయతీకి సంబంధమైన చెత్త సేకరణకు వినియోగించే తోపుడు బళ్లు అగ్నికి దగ్ధమై నాయి. ఘటనా స్ధలాన్ని స్ధానిక ఎస్సై పార్ధసారథి, ఫైర్ ఆఫీసర్ కె.వి.రమణ, విద్యుత్ సిబ్బంది పరిశీలించారు.

### రోడ్డు భద్రత వారోత్సవాలు

# అతివేగం - అనర్థం

పెద్దాపురం : వాహనదారులకు పలు పర్యాయాలు ప్రయాణాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెచ్చరించడం అవగాహన కలిగించడం చేసినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడం విచారకరమని పెద్దాపురం డిఎస్‌పి సిహెచ్ రామారావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యం అవగాహన లోపం వలన ప్రమాదాలు జరిగి జీవితాలను కోల్పోతున్నారని రోడ్డు నిబంధనలు పాటించి, ప్రాణాలు రక్షించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పద్మాకర్ ఆర్‌టిసి డిఎం ఏలేశ్వరం, ఎం దామస్‌బాబు, లెక్చరర్ టి. విష్ణుమూర్తి, డి. రాంబాబు, అధిక సంఖ్యలో వాహన డ్రైవర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదాకోసం రిలేనిరాహార దీక్షలు

పెద్దాపురం : ప్రత్యేక హెూదాతో సహా విభజన హామీలను అమలు చేయ్యాలని కోరుతూ పెద్దాపురం వైకాపా ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. పార్టీ కో ఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడ ఆధ్వర్యంలో నాయకులు బంగారు కృష్ణ, మలిరెడ్డి వెంకటరమణ, బచ్చల నాగేశ్వరరావు, రెడ్డి రాఘవ తదితరులు రిలేనిరాహారదీక్షలో పాల్గొన్నారు.

# జలియన్‌వాలాబాగ్ దురంతానికి 99 ఏళ్లు



అమలాపురం : జలియన్ వాలాబాగ్ దురంతం జరిగి 99 ఏళ్లు పూర్తయి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పేరూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా సామాజిక వేత్త బిఎస్. రాథమ్మ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఎం.పురు షోత్తంరాజు అధ్యక్షత వహించా రు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థి ని, విద్యార్థులు, ఉపాధ్యాయు లు, టిఎన్‌టియుసి నాయకులు, పట్నాల వెంకటరమణ, యెగా గురు యిళ్ల నర్సింహరావు పాల్గొన్నారు.

# వీ ఆర్ ఏల ఆందోళన

భీమునిపట్నం: భీమిలి తహసీల్దార్ కార్యలయం వద్ద వీ ఆర్ ఏల కోర్కెల సాదన కోసం ధర్నా చేశారు తెలంగాణా ప్రభుత్వం వీఆర్‌ఏల ఇచ్చిన తరహాలో జీతాలు పెంచాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అర్హులయిన వారికి పదోన్నతలు కల్పించాలని వారు కోరారు. వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త అక్రమాని విజయ నిర్మల దర్నా చేస్తున్న వీఆర్‌ఏల శిబిరం వద్దకి వెళ్ళి సంఘిబావం తెలిపారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి ముల మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గంటలకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ప్రదాన అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, ఎసి.ఈరంకి. జగన్నాధరావు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, దేవస్థానం అధికారులు, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు

## న్యాయమైన కోర్కెలు తీర్చాలని విఆర్‌ఏల దీక్ష

రావులపాలెం: రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండల పరిధిలోని విఆర్‌ఏలు శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మండలంలోని అన్ని గ్రామ విఆర్‌ఏలు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు తక్షణం ప్రత్యేక హెూదా కల్పించాలని ఈ దీక్ష చేస్తున్నామన్నారు. ఈ దీక్ష రెండురోజులు చేయనున్నట్లు మండల అధ్యక్షుడు దామోదర సత్యనారాయణ తెలిపారు. అదేవిధంగా తమకు పెంచిన వేతనం జీఓ విడుదల చేయాలని, బయోమెట్రిక్ విదానాన్ని విఆర్‌ఏలకు మినహాయించాలని, 010 పద్దుతో జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దర్నాకు మండలంలోని యుటిఎఫ్. నాయకులు జ్యోతిబసు, టీచర్లు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఓలు తదితరులు మద్దతు తెలిపారు.

## ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్, కౌన్సిలింగ్ క్యాంపు

భీమునిపట్నం భీమిలి సెంటినియల్ ల్లయన్స్ క్లబ్, సా వాకర్స్ సంయుక్తంగా ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్, కౌన్సిలింగ్ క్యాంపు నిర్వహించ బడునని సెంటినియల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోట. మల్లికార్జునరావు చెప్పారు. శుక్రవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి సాయి సదన్ లో ఉదయం 6 గంటల నుండి ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్, కౌన్సెలింగ్ క్యాంపు జరుగునని తెలిపారు.అనంతరం దీనికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం సాయి సదన్ నుంచి గంటస్తంభం మీదుగా నెహ్రూ స్కూల్ వరకూ ర్యాలీ నిర్వహించబడునని తెలిపారు.

# డా. బిఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డుకు ఫిజికల్ డైరెక్టర్ వై.సంజీవయ్య ఎంపిక



అమలాపురం : జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూరులో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వై.సంజీవయ్య త్రిరత్న బుద్ధవిహార్ అమలాపురం వారి డా.బిఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైనట్లు త్రిరత్న బుద్ధ విహార్ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి సూర్యారావు తెలియజేశారు. వై.సంజీవయ్య 21 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను శారీరక, మానసిక వికాసానికి, ఉత్తేజానికి, ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడే విధంగా పాఠశాల స్థాయి, జోనల్ స్థాయి, డివిజనల్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రదర్శింపజేసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దారు. అథ్లెటిక్స్ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులకు పంపించారు. కాట్రేనికోన మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాట్రేనికోనలో 1997లో పిఇటిగా బాధ్యతలు స్వీకరించి, తొండంగిలో పనిచేసిన మరలా కాట్రేనికోనలో పిడిగా పనిచేసి ప్రస్తుతం పేరూరు ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ పురస్కారాన్ని బుద్ధవిహార్‌లో జరుగు కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో అందజేస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.పురుషోత్తం రాజు, గ్రామ సర్పంచ్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఎస్‌ఎంసి చైర్ పర్సన్, ఉపాధ్యాయులు సంజీవయ్యకు అభి నందనలు తెలిపారు.

# హెూదాకోసం ప్రత్యేక పూజలు




రావులపాలెం: ఢిల్లీలో వైఎస్సార్‌సిపి ఆంధ్రాకు ప్రత్యేక హెూదా కల్పించాలని నిరాహార దీక్ష చేస్తున్న నేపద్యంలో స్థానిక వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆద్వర్యంలో గురువారం 7వ రోజు నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక హెూదాకోసం తమ పార్టీ మంత్రులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారికి సంఘీభావంగా తాము నిరసన దీక్షలు చేస్తున్నామన్నారు. అనంతరం కెవిఆర్ జంక్షన్ వద్ద గల చిన్న ఆంజనేయ స్వామికి ఆంధ్రాకు ప్రత్యేక హెూదా కల్పించాలని, ప్రధాని మోడీకి మంచిబుద్ధిని అనుగ్రహించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, బొక్కా ప్రసాద్, తమ్మన శ్రీనివాస్, దొమ్మేటి అర్జునరావు, కొండేపూడి రామకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెూదా కోరుతూ ఆంజనేయునికి ప్రత్యేక పూజలు

## మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం : ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అని దీనికోసం టిడిపి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఒక్క టిడిపితోనే సాధ్యమని బండారు సత్యానందరావు అన్నారు. విలేఖరుల సమావేశంలో నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నేరస్తులతో చెట్టాపటా లేసుకుని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఆన్యాయం చేసిందని, ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నేరస్తులతో అంటకాగుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రతి పక్షాలను కలుపుకుని టిడిపి ప్రభుత్వం పోరాడుతుంటే ప్రతిపక్ష పార్టీ బిజెపితో అంటకాగుతోందని ఆరోపించారు. చిత్తశుద్ధిలేని పోరాటం చేస్తూ టిడిపిపై బురద జల్లుతోందని, రాష్ట్ర ప్రజలు హక్కుల కోసం గ్రామ స్థాయి నుండి టిడిపి పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతుందని ఆయన తెలిపారు. పార్టీ పిలుపు మేరకు ర్యాలీలు, దర్నాలు చేపట్టి ప్రత్యేక హెూదాకు కృషి చేస్తామన్నారు. అనంతరం స్థానిక పెద్ద ఆంజనేయ స్వామి గుడి వద్దకు చేరుకొని కేంద్ర ప్రభుత్వానికి కళ్ళు తెరుచుకుని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి పాదాలకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు, కుడిపూడి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు వెలగల శ్రీనివాసరెడ్డి, పల్లికొండ సుధీర్, గుత్తుల శ్రీనివాస్, పడాల కాసురెడ్డి, పోతుమూడి సత్యనారాయణ, వై.వి. తదితరులు పాల్గొన్నారు.

## నేడే దళిత ఐక్యతా బైక్ ర్యాలీ

ఆలమూరు : భారత రత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా శనివారం ఆలమూరు మండల దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దళిత ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు డా॥ ఓ.రామకృష్ణ తెలిపారు. మండలకేంద్రం, ఆలమూరు తహశీల్దార్ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు ఈ బైక్ ర్యాలీ ప్రారంభమైన జొన్నాడ, మడికి, నర్సిపూడి, గుమ్మలేరు, సంధిపూడి మీదుగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మార్కెట్లోకి టాటా మోటార్స్ నుంచి ‘టాటా ఎస్ గోల్డ్’

విశాఖపట్నం : భారతదేశంలో సరికొత్త విప్లవానికి టాటా మోటార్స్ శ్రీకారం చుట్టింది. టాటా మోటార్స్ మార్కెట్లోకి టాటా ఎస్ గోల్డ్‌ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్ బిజినెస్ ప్రెసిడెంట్ గిరీష్ వాఘ్ మాట్లాడుతూ చిన్న తరహా వ్యాపార వాహనాలను ప్రవేశపెట్టడంలో టాటా మోటార్స్ ముందంజలో ఉంటుందన్నారు. అత్యంత పని సామర్థ్యంతో, దృఢంగా, భద్రత కలిగి, సౌకర్యవంతమైన టాటా ఎస్ గోల్డ్ కొత్త వ్యాపార అవకాశాలు, ఉపాధి అవకాశాలకు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. టాటాఎస్ ఎవరూ ఊహించలేని ధరతో అనేకమందికి చేరవయింది. సమయపాలన, సహాయ కార్యక్రమం, ఉచిత ఇన్సూరెన్స్, నిర్ధేశిత సమయంలో మరమ్మతులు తదితర సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.

# వేసవి అపరాల సాగుపై శిక్షణా కార్యక్రమం

ఆలమూరు :- మండల పరిధి చొప్పెల్లలో గ్రామపంచాయితీ వద్ద వ్యవసాయశాఖ ద్వారా ఆత్మ ఆధ్వర్యంలో శుక్రవారం నీటిసంఘం అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి అధ్యక్షతన వేసవి అపరాల సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్. రమేష్ కుమార్ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా కోతలు అనంతరం పచ్చిరొట్ట పైరులు లేక అపరాల సాగు చేసుకోవాలని తెలియజేసారు. దీనిద్వారా యూరియా వాడకం 20% తగ్గుతుందని, భూమి గుల్లపడటమే కాకుండా నీటిని నిల్వవుంచే గుణం పెరుగుతుందని ఆయన తెలియజేసారు. రైతుమిత్ర గ్రూపు రైతులు, కౌలు రైతులు అందరూ మేనెలలో రెవిన్యూశాఖ ద్వారా రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు. ఆలమూరు వ్యవసాయశాఖ కార్యాలయంలో అపరాలు 50% రాయితీపై, జీలుగు విత్తనాలు 70% రాయితీపై అందుబాటులో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బి.టి.ఎమ్. టి.డాక్టర్‌బాబు, సొసైటీ అధ్యక్షులు సతీష్, ఆత్మ ఏటిఎమ్ అరుణసాయి, బహుళ ప్రయోజన విస్తరణాధికారులు పి.మనోహర్, పి.శ్రీలక్ష్మి రైతులు అనుసూరి బ్రహ్మయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పెప్సి పరిశ్రమలో కళాశీలను కొనసాగించాలి



అచ్యుతాపురం: సెజ్‌లో గల పెప్సి పరిశ్రమలో భూములు, ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు పాత పద్దతిలోనే కళాశీ పనులు కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌కి పెప్సి పరిశ్రమలో గల కళాశీలకు న్యాయం చేయాలని ఆయన కళాశీలతో కలిసి వినతిపత్రం అందజేసారు. పెప్సి పరిశ్రమలో సామాన్లు అన్‌లోడింగ్ చేసేందుకు 10 కేజీల కేసుకు 27 పైసలు ఇస్తున్నారన్నారు. అయితే కార్మికులు 27 పైసలు సరిపోదని పెంచాలని కోరితే కళాశీలకు పనులు లేవని ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి పనులు చేయించడం అన్యాయమన్నారు. పెప్సి యాజమాన్యం నిర్వాసితులకు పనులు లేకుండా చేసి వారి పొట్ట కొడుతుందన్నారు. నిర్వాసితులకు అన్యాయం చేసిన పెప్సి యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాతపద్దతిలోనే లోడింగ్, అన్‌లోడింగ్ పనులు కొనసాగించి, చట్ట ప్రకారం కూలి రేట్లు ఇచ్చేలాగ చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ముఠా కార్మిక సంఘం నాయకులు వి.రాజేశ్వర్రావు, సిహెచ్.సూరిబాబు తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక హోదా కోసం వైసిపి అర్ధనగ్న ప్రదర్శన

నర్సీపట్నం : ప్రత్యేక హోదా సాధన కోసం నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహారదీక్షలు శుక్రవారంతో ఏడో రోజుకు చేరాయి. శుక్రవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వైసిపి నాయకులు అర్ధనగ్న ప్రదర్శన ప్రదర్శనతో రోడ్డుపై మోకరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాల్ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలు చెల్లింపులు చేయాలి

కొయ్యూరు : అధికారుల అలసత్వమో లేక సమన్వయం లేకపోవడమో మంప పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిన వారికి చెల్లింపులు అవడం లేదని మంప ఎంపిటిసి బి.శివరామరాజు ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లేకపోతే కరెంట్ ఆపేస్తామని రేషన్ ఆపేస్తామని అధికారుల సమావేశాలు పెట్టి మరీ మరుగుదొడ్లు నింర్మించేల ఒత్తిడి తెచ్చాడని లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న ఇప్పటి వరకు చెల్లింపులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య దోరణి కనబడుతుందన్నారు.

## ఘనంగా కన్నడ హీరో సిద్దూ జన్మదిన వేడుకలు

నర్సీపట్నం : రోలుగుంట మండలం బిబి.పట్నంకు చెందిన కన్నడ సినీరంగంలో నటిస్తున్న యువ కథనాయకుడు సిద్దూ శుక్రవారం తన పుట్టిన రోజు వేడుకలను సేవా కార్యక్రమాల ద్వారా వినూత్నంగా జరుపుకున్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కన్నడతో పాటు తెలుగులో కూడా హీరోగా చిత్రాలను చేస్తున్నామన్నారు. కొన్ని చిత్రాలు విడుదలకు సిద్దం కాగా మరికొన్ని ఈ నెలాఖరులో సెట్స్‌పైకి వెళ్లనున్నాయన్నారు తన పుట్టిన రోజును పురస్కరించుకొని త్వరలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన స్నేహితులు, పాల్గొన్నారు.

# ఇది మా బడి... ఇదే మా అమ్మఒడి

విజయనగరం: మా అమ్మ ఒడిని తలపించే ఆప్యాయత.... నాన్న లాలనను చూపించే ఆదరణ.. చదువులమ్మ తల్లి ఆశీసులతో మేం..నిత్యం కలిసివుంటాం. బడిని ఒదలాలంటే కాస్త ఇబ్బందే! కానీ, మమ్మల్ని మరింత పెద్దవాళ్ళను కమ్మని ఆశీర్వదిస్తూ ఉన్నత విద్యకు సోపానాలు వేసింది. మా కళాశాల. అదే శ్రీనివాస జూనియర్ కాలేజ్. మూడు దశాబ్దాలుగా పెనవేసుకున్న అనుబంధానికి వీడ్కోలు చెప్పేముందు మా పై ఉపాధ్యాయులు చూపిన ప్రేమను మీతో పంచుకోవాలనే ఈ నాలుగు అక్షరాలు. ఇది విద్యార్థుల మనోగతం. విద్యావికాసానికి పెట్టింది పేరు మా కళాశాల. మూడుదశాబ్దాలుగా విలువలకు, విద్యా ప్రమాణాలకు, అంతే స్థాయిలో క్రీడా మనోవికాసాలకు మాకు తర్ఫీదు ఇచ్చి.... పి.ఆర్.ఓల ప్రకటనలపై దృష్టిని మళ్ళించి., విద్య వ్యాపారంగా కాదని..మా బాగోగుల కోసం శ్రమించిన అధ్యాపక బృందానికి జోహార్లు. గత ఏడాది వేయికి 981 (వై.వైష్ణవి) మార్కులు ఇంటర్‌లో సాధించింది.. ఇప్పుడు 982 (ఏ.అభినవ్ చంద్ర) రేసులో గెలిచాడు. రేపు ఇంకొకరు. ఇలా మార్కులు సాదిస్తున్నాం. ఆ కష్టం... శ్రమ మా ప్రిన్సిపల్ యు.సీతారామరాజుగారిదే... వారికి తోడుగా నిలిచిన డైరక్టర్ వేణుగోపాల వర్మ, మరి ఇది ప్రకటనల కోసమో..ప్రచారం కోసమో కాదు. వాస్తవాన్ని మా గుండెలోతుల్లోంచి చెప్పాలని మా మనసులు తెరిచాం. 'విలువలతో కూడిన విద్య'... వికాసానికి గీటురాయి అని తెలుసుకున్నాం.

జి.పి.ఏ గ్రేడ్ విధానంలో కూడా 10కి10 పాయింట్లు సాధించారు.విద్యార్థుల్లో 21మంది, 10కి 9 పాయింట్లు సాధించారు. మొత్తం 63 మంది ఉత్తమ ఫలితాల జాబితాలోకి వచ్చారు. 10కి 9.0 పాయింట్లు విద్యార్థులు 13 శాతం మంది వున్నారని ఈ మేరకు యాజమాన్యం తెలిపింది.

## నేడు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అచ్యుతాపురం: నేడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు స్థానిక ఎస్‌బిఐ వద్ద ఘనంగా నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ దళిత సంక్షేమ సంఘం అద్యక్షులు జువ్వాల నూకరాజు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు మండలంలో గల దళిత సంఘ నాయకులు, అధికారులు, దళిత కుటుంభ సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కైట్స్ విద్యార్దులు

అచ్యుతాపురం: మార్చి 2018 ఇంటర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక కైట్స్ జూనియర్ కళాశాల విద్యార్దులు సత్తా చాటారు.

కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కంఠంరెడ్డి మౌనిక 10/10 పాయింట్లుతో మండలంలో ప్రథమ స్థానం సాదించింది.

బద్ది అనూస 9.83/10, ఎ.మాదురి 9.83/10, డి.శంఖర్ 9.83/10లు ద్వితీయ స్థానం సాదించారు. కె.చిన్ని 9.67/10, వి.రత్నం 9.67/10 తృతీయ స్థానం సాదించారు. ప్రథమ సంవత్సరం సి.ఇ.సి నందు ఎస్.శ్రావణి 9.2/10, డి.అప్పలరాజు 9.2/10లు ప్రథమ స్థానం సాదించారు. ప్రథమ సంవత్సరం బై.పి.సిలో ఎమ్.దేవి 8.5/10 ప్రథమ స్థానం సాదించింది. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన వీరిని శుక్రవారం కర్స్‌పాండెంట్, ప్రిన్సిపల్, డైరెక్టర్ అద్యాపక భృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినులదే పైచేయి

యలమంచిలి రూరల్ : ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులు అత్యధిక మార్కులతో మంచి ఫలితాలు సాధించారు. ఈ ఏడాది అన్ని కళాశాలల్లో అధిక మార్కులు సాధించిన వారిలో అమ్మాయిలదే పై చేయిగా నిలిచింది. 1000 మార్కులకు 900 పైగా సాధించిన వారిలో అధికంగా అమ్మాయిలే ఉన్నట్లు ఆయా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. పట్టణంలోని ఉషోదయా జూనియర్ కళాశాలలో చదువుతున్న జాగారపు గాయత్రి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించగా గీతాంజలి జూనియర్ కళాశాలలో చదువుతున్న పిల్లా సంధ్య 961(ఎంపిసి), ఉషోదయా కళాశాలకు చెందిన బి.తులసి 960(ఎంపిసి), గీతాంజలి కళాశాలకు చెందిన మైచర్ల పావని 950, జి.రోజా 948, పి.కృష్ణవేణి 943, కె.లీల, 931తో పాటు మరో 15 మంది బాలికలు అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్థులను గీతాంజలి కళాశాల కరస్పాండెంట్ ఈశ్వరదత్తు అభినందించారు.

## కొనసాగుతున్న హోదా రిలేనిరాహారదీక్షలు

అనకాపల్లి ... పట్టణంలో ప్రత్యేక హోదాపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెహ్రూచౌక్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 7 వరోజుకు చేరుకుంది. ఈసందర్బంగా అనకాపల్లి పార్లమెంట్ వర్గ నియోజక వర్గ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు, వరుధు కళ్యాణి బొడ్డేడ ప్రసాద్, తదితరుల సందర్సించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాదించడంలో చంద్రబాబునాయుడు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలలో నమ్మకం పోయిందని, ఈనెల 16 న జరిగే రాష్ట్ర బంద్‌లో ప్రతీ ఒక్కరు పాల్గొని నిరసనలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ దీక్షా శిక్షిరంలో మోరిపల్లి శోభ, భీసెట్టి సత్యవతి, పీలా వెంకటలక్ష్మి, పల్లెల పైడికొండ, వి. నాగభూషణం, పీలా బుజ్జి, పి. తులసీ, దీక్షలో కుర్చున్నారు. ఈ కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, వారాది కళ్యాణి, మళ్ల బుల్లిబాబు, గొర్లి సూరిబాబు, శ్రీధర్‌రాజ్, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు, పిడి గాంది, తదితరులు పాల్గొన్నారు.

## నా తల్లిదండ్రులు, విద్యార్థుల కృషి ప్రధానం

### 10శాతం సాధించిన నారాయణ విద్యార్థి తిర్లంగి దుర్గా పోని ప్రసాద్



విశాఖపట్నం: నారాయణ ఎస్.వి. క్యాంపస్ యొక్క ఇంట్ రెండో సంవత్సరం యొక్క ఫలితాలలో నాకు 95 శాతం మార్కులు వచ్చాయని తిర్లంగి దుర్గ సోని ప్రసాద్ పేర్కొన్నాడు. నేను 10కి 10 పాయింట్లు సాధించానని తెలపడానికి ఎంతో గర్విస్తున్నాను. ఇందుకు నా తల్లి దండ్రులైన తిర్లంగి హరి, హేమావతి కృషి మరువలేనిదని, తల్లి దండ్రు లకు కృతజ్ఞతలు తెలువుకున్నాడు. ముఖ్యంగా నారాయణ స్కూలు విద్యార్థులు తనను ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్ది ఎప్పటికప్పుడు నా చదువు విషయంలో అత్యంత శ్రద్ధచూపిస్తూ ఎక్కువ మార్కులు రావడానికి అత్యంత కృషి కనబరిచిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ప్రసాద్ తెలిపాడు.

భవిష్యత్తులో ఐఐటీలో చేరి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఐఐటిలోనే పిహెచ్‌డీ కూడా చేయగలనని తన భవిష్యత్తు విద్యు గురించి తెలిపాడు ఆ విద్యార్థి. అంతేకాకుండా శాస్త్రవేత్తగా మంచి పేరు తెచ్చుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తానని, ఇందుకు నా తల్లిదండ్రుల కృషి నిరంతరం ఉంటుందని విలేకరుల అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు తిర్లంగి దుర్గ సోని ప్రసాద్ తెలిపాడు.

# బహుబలి ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం

### జెయింట్ వీల్ ఎక్కిన మంత్రి గంటాశ్రీనివారావు



విశాఖపట్నం : ఎయు ఇంజనీరింగ్ మైదానంలో ఏర్పాటు చేసిన రూట్ 360 బహుబలి ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించగా ఎగ్జిబిషన్‌లో రైడ్స్‌ను విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ప్రదర్శనలో వివిధ స్టాల్స్‌ను ఎయు వీసీ జి నాగేశ్వరావు , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ఎయు రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎయు వీసీ నాగేశ్వరావు జెయింట్ వీల్‌లో కాసేపు తిరిగి అందరిని అలరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరిని అకట్టుకునే విధంగా బహుబలి సెట్‌తో పెద్ద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా వుందన్నారు. బహుబలిలో ప్రతి సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్టు ఇక్కడ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. విశాఖలో ప్రతి ఏటా వేసవిలో ఎగ్జిబిషన్‌లు, హస్తకళలు ప్రదర్శనలు ఏర్పాటు చేయడం సాదారణం అన్నారు. చెట్లును కాపాడుకోవాలి నేచర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని



సందర్శకులలో అవగహన కల్పించాలనే లక్ష్యం మంచిందన్నారు. విశాఖ టూరిజం పరంగా అభివృద్ది చెందుతుందన్నారు. విశాఖలో ల్యాండ్ మార్క్ ప్రాజెక్టులు వున్నాయిని వివరించారు. ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ నుంచి ఎక్కువ మంది పర్యాటకులు వస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రదర్శన నిర్వహకులు దినేష్ వర్మ, రాజు, దివ్య వర్మ, జాకీర్, రవి వర్మ, లక్ష్మన్, తదితర్లు పాల్గొన్నారు. 60 రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో 100 స్టాల్స్ చేశారు. జెయింట్ వీల్, రివైలింగ్ టవర్, మేరీ గ్రాండ్ ,కప్ అండ్ సాసర్, ఎంజి రౌండ్, డ్రాగన్ ట్రైన్, ఫ్రీజ్ బి ,కొలంబస్ వంటి 22 రైడ్స్ ఏర్పాటు చేశామన్నారు. డబుల్ రేంజర్ 360 వంటి గేమ్స్ , చిన్నారుల రైడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయినడంలో అతిశయోక్తి లేదు. ఈ సారి కొత్తగా లవీంగ్ యువర్ ఫుట్ పేరిట పిష్ ట్రీట్‌మెంట్ ను ఏర్పాటు చేశారు.

## శ్రీలంక అధ్యక్షుడి కీలక నిర్ణయం

కొలంబొ: శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చేవారంలో జరగబోయే పార్లమెంట్ సమావేశాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయానికి గల కారణాలను మాత్రం ఎక్కడా అధికారికంగా వెల్లడించలేదు. శ్రీలంక రాజ్యాంగంలోని 73వ అధికరణ ప్రకారం 266/ 43 పేరుతో ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. 12వ తేదీ అర్ధరాత్రి నుంచి ఈ ప్రకటన అమల్లోకి వస్తుందని మే 18 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆ దేశ పార్లమెంట్ ఏప్రిల్ 19న సమావేశం కానుంది. ఇంతలో పార్లమెంట్ సమావేశాలను అకస్మాత్తుగా రద్దు చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

## క్షణాల్లో కూల్చేశారు

కాంటన్(అమెరికా): లేక్ బార్క్‌లీ బ్రిడ్జి.. అమెరికాలో ఉన్న దశాబ్దాల నాటి కాలానికి చెందిన వంతెనల్లో ఒకటి. కాంటన్ ప్రాంతంలో 1932లో నిర్మించిన ఈ వంతెనను పేలుడు పదార్థాలు ఉపయోగించి గురువారం పేల్చేశారు.






# సిబ్బంది ఆరోగ్యం, ఆనందమే 'వరుణ్' లక్ష్యం

- వరుణ్ బజాజ్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా దిగువస్థాయి సిబ్బందికి సన్మానాలు
- వరుణ్ గ్రూప్‌లో ఉన్న ప్రతీ ఒక్కరూ మా కుటుంబ సభ్యులతో సమానమే
- దాతృత్వాన్ని చాటుకున్న వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్





వరుణ్ గ్రూప్‌లో 20 సం.లకు పైగా సేవలందించిన దిగువ స్థాయి సిబ్బందిని నగదు, ప్రశంసా పత్రాలతో సన్మానించిన వరుణ్ గ్రూప్ ఛైర్మన్ దంపతులు ప్రభు కిషోర్, లక్ష్మీ కిషోర్, యండీ వరుణ్ దేవ్, తదితరులు (ఇన్‌సెట్‌లో స్వీపర్‌ను స్వయంగా సత్కరిస్తున్న లక్ష్మీకిషోర్)

విశాఖపట్నంః వరుణ్ గ్రూప్‌లో పని చేసిన ప్రతీ సిబ్బంది చక్కని ఆరోగ్యం, ఆనందంగా మెలగడమే వరుణ్ గ్రూప్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్ తెలియజేశారు. భారత దేశపు అతి పెద్ద ఆటో మొబైల్ గ్రూప్ వరుణ్ మోటార్స్ ప్రతీ ఏడాది జరుపుకునే వార్షిక జనరల్ మీట్‌ను సిరిపురం వుడా చిల్డ్రన్ థియేటర్‌లో ఘనంగా జరుపుకుంది. వరుణ్ బజాజ్ స్థాపించి సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాలు) పూర్తయిన సందర్భంగా మరియు ఇదే సంస్థలో 20 సంవత్సరాల నుంచి తమ సేవలనందించిన (స్వీపర్లు, మెకానిక్‌లు, అన్ని రంగాల) వారిని ఈ సందర్భంగా వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభుకిషోర్, ఆయన భార్య, సంస్థ డైరెక్టర్ లక్ష్మీకిషోర్ స్వయంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరుణ్ గ్రూప్ నేడు భారత దేశంలోనే అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూప్‌గా అవతరించడంలో మనం మొదటగా చెప్పుకునేది ఎగువ శ్రేణి సిబ్బంది గురించి. కానీ, దీని వెనుక మనకు తెలియని దిగువ శ్రేణి సిబ్బంది కృషి ఎంతో దాగి ఉందని, వారి క్రమశిక్షణ, నిస్వార్థ సేవల ఫలితంగానే నేడు వరుణ్ అగ్రస్థానంలో వుందని, ఆ సంస్థ అభివృద్ధిలో వారి సేవలు అపూర్వం అని కొనియాడారు. సంస్థలో పని చేస్తున్న ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో సమానంగా భావించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది దిగువ స్థాయి సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. సిబ్బందితో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందు (37 రకాల వంటలతో)లో సహపంక్తి భోజనం గావించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ లక్ష్మీకిషోర్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, వైస్ ప్రెసిడెంట్ జివిపి రాజు, వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జానకీరాం, పి.వి. సత్యనారాయణ, వినోద్ కుమార్, సుబ్బారావు, సిఇఓ ఆడారి శ్రీనివాస్ మరియు వరుణ్ సిబ్బంది హాజరయ్యారు.

# 'చమురు కంపెనీలే దేశ ఆర్థికాభివృద్ధికి చోదకాలు'

## భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు




విశాఖపట్నంః చమురు, సహజ వాయువు కంపెనీలే దేశ ఆర్థికాభివృద్ధికి చోదకాలని భారత దేశ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వుడా చిల్డ్రన్ ఎరినాలో ఓఎన్జీసీ, హెచ్‌పిసిఎల్, గెయిల్ కంపెనీల సిఎండీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థికాభి వృద్ధికిలో చమురు, సహజవాయువు కంపెనీలే కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశంలో శక్తి వనరుల వాడకం మరింతగా పెరగాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి, కర్మాగారాలు, రవాణా వ్యవస్థ వంటి వివిధ రంగాల్లో పెట్రోలియం, సహజ వాయువులను మరింత విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఫలితంగా వివిధ రంగాల్లో నిర్వహణ వ్యయం తగ్గడమే కాకుండా విదేశీ మారక వ్యయం ఆదా అవుతుందన్నారు. చమురు, సహజ వాయువు కంపెనీలకు ఆదాయం పెరిగి మరింత అభివృద్ధి సాధిస్తాయన్నారు. 2022 నాటికి చమురు దిగుమతులను 10 శాతం మేర తగ్గించే లక్ష్యంలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. దీనికి అనుగుణంగా చమురు, సహజ వాయువు కంపెనీలు మరింత అభివృద్ధి సాధించి ఉత్పత్తులను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రగతిలో నున్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ ఎంతో నష్టపోయిందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చమురు, సహజ వాయువు కంపెనీలు తమ వంతు సహకారం అందించాలన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో చమురు, సహజ వాయువు నిల్వలు ఎక్కువగా ఉన్నాయని, అక్కడే ఓఎన్‌జీసీ కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతున్నందున ఆ ప్రాంతంలో కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి ఓఎన్‌జీసీ అధికారులకు ఆయన సూచించారు. గ్యాస్ పైప్‌లైన్‌ను విజయవాడ నుండి కృష్ణపట్నం వరకూ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ, కాకినాడ, విజయవాడ, తిరుపతి స్మార్టు సిటీలకు తప్పనిసరిగా గ్యాస్ పైప్‌లైన్‌ను వేయాలన్నారు. హెచ్‌పిసిఎల్ విస్తరణ పనులను వేగవంతం చేసి 2020కల్లా పూర్తి చేయాలన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద సామాజిక సేవలు, మౌలిక వసతుల కల్పన పనులను మరింత విస్తృత పర్చాలన్నారు.

# 'పట్టు' పట్టిన భారత్

## రెజ్లింగ్‌లో భజరంగ్ భళికి స్వర్ణం -- భారత్‌కు మొత్తం 39 పతకాలు

## 17 స్వర్ణాలు, 10 రజతాలు, 12 కాంస్య పతకాలు



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగుతున్న 21వ కామన్వెల్త్ క్రీడల్లో భారత్ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. జోరు మీద ఉన్న భారత అథ్లెట్లు ఈసారి పతకాల పంట పండిస్తున్నారు. తాజాగా శుక్రవారం జరిగిన పురుషుల రెజ్లింగ్ పోటీల్లో రెజ్లర్ భజరంగ్ పూనియా బంగారు పతకం గెలుచుకున్నాడు. 65 కిలోల విభాగంలో వేల్స్ క్రీడాకారుడు కానే చారిగ్‌పై పైచేయి సాధించిన 24 ఏళ్ల భజరంగ్ పూనియా... భారత్‌కు 17వ స్వర్ణ పతకం అందించాడు.

మరోవైపు మహిళ రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాలనుకున్న పూజా ఢండాకి నిరాశ ఎదురైంది. 57 కిలోల విభాగం ఫైనల్స్‌లో నైజీరియా రెజ్లర్ ఒడునయో చేతుల్లో 6-1 తేడాతో పరాజయం పొంది సిల్వర్‌తో సరిపెట్టుకుంది. 68 కిలోల విభాగంలో దివ్య కరణ్ కాంస్య పతకం సాధించింది. కాగా మెన్స్ 97 కిలోల విభాగంలో మౌసమ్ ఖాత్రి రజత పతకం గెలుచుకున్నాడు. సౌతాఫ్రికాకి చెందిన మార్టిన్ ఎరాస్‌మస్ చేతుల్లో పరాజయం పొందడంతో ఖాత్రి తృటిలో బంగారు పతకం చేజార్చుకున్నాడు. కాగా తాజా కామన్వెల్త్ పోటీల్లో భారత రెజ్లర్లు ఇప్పటి వరకు 8 పతకాలు సాధించడం విశేషం.

*మౌసమ్ ఖత్రీకి రజతం*

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత రెజ్లర్ మౌసమ్ ఖత్రీ రజతం సాధించాడు. తొమ్మిదిరోజు పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగిన ఫైనల్ పోరులో ఖత్రీ ఓటమి పాలై రజతంతో సంతృప్తి చెందాడు. పురుషుల రెజ్లింగ్ 97 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో దక్షిణాఫ్రికాకు చెందిన మార్టిన్ ఎరాస్‌మస్ చేతిలో 12-2 తేడాతో ఖత్రీ పరాజయం చెందాడు.

క్వార్టర్ ఫైనల్లో సెపక్ అలెక్సియోస్, సెమీ ఫైనల్లో సోసో తామారౌలను ఓడించి ఫైనల్‌కు చేరిన ఖత్రీ.. తుది పోరులో మాత్రం ఆకట్టుకోలేకపోయాడు. ప్రత్యర్థి ఎరాస్‌మస్‌కు లొంగిపోయిన ఖత్రీ రన్నరప్‌గా నిలిచి రజతంతో సరిపెట్టుకున్నాడు.

2010 ఆసియన్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన ఖత్రీ.. గతేడాది జరిగిన కామన్వెల్త్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో రజతాన్ని సాధించాడు. ఇదిలా ఉంచితే, కామన్వెల్త్ గేమ్స్‌లో ఇప్పటివరకూ భారత్ 39 పతకాలు సాధించగా.. అందులో 17 స్వర్ణాలు, 10 రజతాలు, 12 కాంస్య పతకాలు ఉన్నాయి.

# ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటుకు కృషి



బెంగళూరు: జనతాదళ్ (ఎస్) అధినేత, మాజీ ప్రధాని దేవెగౌడతో తెలంగాణ సీఎం కేసీఆర్ భేటీ ముగిసింది. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు సహా పలు అంశాలపై ఆయనతో చర్చించిన అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ తాను దేవెగౌడను కలిశానని, అప్పుడు కూడా ఆయన మద్దతు పలికారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. 70 ఏళ్లుగా దేశంలో ఎన్నో సమస్యలను కాంగ్రెస్, భాజపా ప్రభుత్వాలు పరిష్కరించలేక పోయాయన్నారు. తమిళనాడు, కర్ణాటక మధ్య ఉన్న జల వివాదాలను కేంద్రం ఎందుకు పరిష్కరించడంలేదని కేసీఆర్ ప్రశ్నించారు. జల వివాదాలను పెండింగ్‌లో పెట్టి రాష్ట్రాల మధ్య కేంద్రం యుద్ధ వాతావరణం సృష్టిస్తోందని ఆరోపించారు. కృష్ణా జలాల పరిష్కారానికి 2004లో బ్రిజేష్ ట్రైబ్యునల్ ఏర్పాటు చేశారని తెలిపారు. 14 ఏళ్లు గడిచినప్పటికీ కృష్ణా జలాల వివాదాన్ని ఆ ట్రె%బ్యునల్ పరిష్కరించలేకపోయిందని అసంతృప్తి వ్యక్తంచేశారు. నీళ్ల కోసం రాష్ట్రాలు కొట్టుకుంటుంటే దిల్లీలోని కేంద్ర పాలకులు చూస్తూ కూర్చున్నారని మండిపడ్డారు. తృతీయ కూటమి అనేది సొంత రాష్ట్రాల అభివృద్ధి కోసం మాత్రమే కాదని, దేశ వ్యాప్తంగా గుణాత్మక మార్పుల కోసమేనని పునరుద్ఘాటించారు. దేశాభివృద్ధి కోసం ఎవరైనా తమతో కలిసిరావొచ్చని విజ్ఞప్తి చేశారు. తమది సామాన్య ప్రజలు, రైతుల కోసం ఏర్పడుతున్న కూటమి అన్నారు. 2019 ఎన్నికల్లో తృతీయ కూటమి కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

*తెలంగాణ ప్రభుత్వ పథకాలు భేష్!*

దేశానికి స్వాతంత్ర్యం తర్వాత 70 ఏళ్లుగా సమస్యలు అలాగే ఉన్నాయని మాజీ ప్రధాని దేవెగౌడ అన్నారు. తృతీయ ఫ్రంట్‌పై తనతో, కుమారస్వామితో కేసీఆర్ చర్చలు జరిపారని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు చాలా బాగున్నాయని కితాబిచ్చారు.





















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com

# పెప్సి పరిశ్రమలో కళాశీలను కొనసాగించాలి



అచ్యుతాపురం: సెజ్‌లో గల పెప్సి పరిశ్రమలో భూములు, ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు పాత పద్దతిలోనే కళాశీ పనులు కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌కి పెప్సి పరిశ్రమలో గల కళాశీలకు న్యాయం చేయాలని ఆయన కళాశీలతో కలిసి వినతిపత్రం అందజేసారు. పెప్సి పరిశ్రమలో సామాన్లు అన్‌లోడింగ్ చేసేందుకు 10 కేజీల కేసుకు 27 పైసలు ఇస్తున్నారన్నారు. అయితే కార్మికులు 27 పైసలు సరిపోదని పెంచాలని కోరితే కళాశీలకు పనులు లేవని ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి పనులు చేయించడం అన్యాయమన్నారు. పెప్సి యాజమాన్యం నిర్వాసితులకు పనులు లేకుండా చేసి వారి పొట్ట కొడుతుందన్నారు. నిర్వాసితులకు అన్యాయం చేసిన పెప్సి యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాతపద్దతిలోనే లోడింగ్, అన్‌లోడింగ్ పనులు కొనసాగించి, చట్ట ప్రకారం కూలి రేట్లు ఇచ్చేలాగ చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ముఠా కార్మిక సంఘం నాయకులు వి.రాజేశ్వరావు, సిహెచ్.సూరిబాబు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కైట్స్ విద్యార్ధులు

అచ్యుతాపురం: మార్చి 2018 ఇంటర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక కైట్స్ జూనియర్ కళాశాల విద్యార్ధులు సత్తా చాటారు.

కళాశాల విద్యార్ధులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కంఠంరెడ్డి మౌనిక 10/10 పాయింట్లుతో మండలంలో ప్రథమ స్థానం సాదించింది.

బద్ది అనూస 9.83/10, ఎ.మాదురి 9.83/10, డి.శంఖర్ 9.83/10లు ద్వితీయ స్థానం సాదించారు. కె.చిన్ని 9.67/10, వి.రత్నం 9.67/10 తృతీయ స్థానం సాదించారు. ప్రథమ సంవత్సరం సి.ఇ.సి నందు ఎస్.శ్రావణి 9.2/10, డి.అప్పలరాజు 9.2/10లు ప్రథమ స్థానం సాదించారు. ప్రథమ సంవత్సరం బై.పి.సిలో ఎమ్.దేవి 8.5/10 ప్రథమ స్థానం సాదించింది. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన వీరిని శుక్రవారం కర్‌స్పాండెంట్, ప్రిన్సిపల్, డైరెక్టర్ అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్ధినులదే పైచేయి

యలమంచిలి రూరల్ : ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులు అత్యధిక మార్కులతో మంచి ఫలితాలు సాధించారు. ఈ ఏడాది అన్ని కళాశాలల్లో అధిక మార్కులు సాధించిన వారిలో అమ్మాయిలదే పై చేయిగా నిలిచింది. 1000 మార్కులకు 900 పైగా సాధించిన వారిలో అధికంగా అమ్మాయిలే ఉన్నట్లు ఆయా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. పట్టణంలోని ఉషోదయా జూనియర్ కళాశాలలో చదువుతున్న జాగారపు గాయత్రి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించగా గీతాంజలి జూనియర్ కళాశాలలో చదువుతున్న పిల్లా సంధ్య 961(ఎంపిసి), ఉషోదయా కళాశాలకు చెందిన బి.తులసి 960(ఎంపిసి), గీతాంజలి కళాశాలకు చెందిన మైచర్ల పావని 950, జి.రోజా 948, పి.కృష్ణవేణి 943, కె.లీల, 931తో పాటు మరో 15 మంది బాలికలు అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్ధులను గీతాంజలి కళాశాల కరస్పాండెంట్ ఈశ్వరదత్తు అభినందించారు.

## కొనసాగుతున్న హోదా రిలేనిరాహారదీక్షలు

అనకాపల్లి ... పట్టణంలో ప్రత్యేక హోదాపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెహ్రుచౌక్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 7 వరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ వర్గ నియోజక వర్గ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు, వరుధు కళ్యాణి బొడ్డేడ ప్రసాద్, తదితరుల సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాదించడంలో చంద్రబాబునాయుడు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలలో నమ్మకం పోయిందని, ఈనెల 16 న జరిగే రాష్ట్ర బందలో ప్రతీ ఒక్కరు పాల్గొని నిరసనలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ దీక్షా శిక్షిరంలో మోరిపల్లి శోభ, భీసెట్టి సత్యవతి, పీలా వెంకటలక్ష్మి, పల్లెల పైడికొండ, వి. నాగభూషణం, పీలా బుజ్జి, పి. తులసీ, దీక్షలో కుర్చున్నారు. ఈ కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, వారాది కళ్యాణి, మళ్ల బుల్లిబాబు, గొర్లి సూరిబాబు, శ్రీధర్‌రాజ్, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు, పిడి గాంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోసం వైసిపి అర్ధనగ్న ప్రదర్శన

నర్సీపట్నం : ప్రత్యేక హోదా సాధన కోసం నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహారదీక్షలు శుక్రవారంతో ఏడో రోజుకు చేరాయి. శుక్రవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వైసిపి నాయకులు అర్ధనగ్న ప్రదర్శన ప్రదర్శనతో రోడ్డుపై మోకరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాల్ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలు చెల్లింపులు చేయాలి

కొయ్యూరు : అధికారుల అలసత్వమో లేక సమన్వయం లేకపోవడమో మంప పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిన వారికి చెల్లింపులు అవడం లేదని మంప ఎంపిటిసి బి.శివరామరాజు ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లేకపోతే కరెంట్ ఆపేస్తామని రేషన్ ఆపేస్తామని అధికారుల సమావేశాలు పెట్టి మరీ మరుగుదొడ్లు నిర్మించేల ఒత్తిడి తెచ్చాడని లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న ఇప్పటి వరకు చెల్లింపులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య దోరణి కనబడుతుందన్నారు.

## ఘనంగా కన్నడ హీరో సిద్దూ జన్మదిన వేడుకలు

నర్సీపట్నం : రోలుగుంట మండలం బిబి.పట్నంకు చెందిన కన్నడ సినీరంగంలో నటిస్తున్న యువ కథనాయకుడు సిద్దూ శుక్రవారం తన పుట్టిన రోజు వేడుకలను సేవా కార్యక్రమాల ద్వారా వినూత్నంగా జరుపుకున్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కన్నడతో పాటు తెలుగులో కూడా హీరోగా చిత్రాలను చేస్తున్నామన్నారు. కొన్ని చిత్రాలు విడుదలకు సిద్ధం కాగా మరికొన్ని ఈ నెలాఖరులో సెట్స్‌పైకి వెళ్లనున్నాయన్నారు తన పుట్టిన రోజును పురస్కరించుకొని త్వరలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన స్నేహితులు, పాల్గొన్నారు.

# ఇది మా బడి... ఇదే మా అమ్మఒడి

విజయనగరం: మా అమ్మ ఒడిని తలపించే ఆప్యాయత.... నాన్న లాలనను చూపించే ఆదరణ.. చదువులమ్మ తల్లి ఆశీసులతో మేం..నిత్యం కలిసివుంటాం. బడిని ఒదలాలంటే కాస్త ఇబ్బందే! కానీ, మమ్మల్ని మరింత పెద్దవాళ్ళను కమ్మని ఆశీర్వదిస్తూ ఉన్నత విద్యకు సోపానాలు వేసింది. మా కళాశాల. అదే శ్రీనివాస జూనియర్ కాలేజ్. మూడు దశాబ్దాలుగా పెనవేసుకున్న అనుబంధానికి వీడ్కోలు చెప్పేముందు మా పై ఉపాధ్యాయులు చూపిన ప్రేమను మీతో పంచుకోవాలనే ఈ నాలుగు అక్షరాలు. ఇది విద్యార్థుల మనోగతం. విద్యావికాసానికి పెట్టింది పేరు మా కళాశాల. మూడుదశాబ్దాలుగా విలువలకు, విద్యా ప్రమాణాలకు, అంతే స్థాయిలో క్రీడా మనోవికాసాలకు మాకు తర్ఫీదు ఇచ్చి.... పి.ఆర్.ఓల ప్రకటనలపై దృష్టిని మళ్ళించి., విద్య వ్యాపారంగా కాదని..మా బాగోగుల కోసం శ్రమించిన అధ్యాపక బృందానికి జోహార్లు. గత ఏడాది వేయికి 981 (వై.వైష్ణవి) మార్కులు ఇంటర్‌లో సాధించింది.. ఇప్పుడు 982 (ఏ.అభినవ్ చంద్ర) రేసులో గెలిచాడు. రేపు ఇంకొకరు. ఇలా మార్కులు సాదిస్తున్నాం. ఆ కష్టం... శ్రమ మా ప్రిన్సిపల్ యు.సీతారామరాజుగారిదే... వారికి తోడుగా నిలిచిన డైరక్టర్ వేణుగోపాల వర్మ, మరి ఇది ప్రకటనల కోసమో..ప్రచారం కోసమో కాదు. వాస్తవాన్ని మా గుండెలోతుల్లోంచి చెప్పాలని మా మనసులు తెరిచాం. 'విలువలతో కూడిన విద్య'... వికాసానికి గీటురాయి అని తెలుసుకున్నాం.

జి.పి.ఏ గ్రేడ్ విధానంలో కూడా 10కి10 పాయింట్లు సాధించారు.విద్యార్థుల్లో 21మంది, 10కి 9 పాయింట్లు సాధించారు. మొత్తం 63 మంది ఉత్తమ ఫలితాల జాబితాలోకి వచ్చారు. 10కి 9.0 పాయింట్లు విద్యార్థులు 13 శాతం మంది వున్నారని ఈ మేరకు యాజమాన్యం తెలిపింది.

## నేడు ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

అచ్యుతాపురం: నేడు డా॥ బి.ఆర్.అంబేడ్కర్ 127వ జయంతి వేడుకలు స్థానిక ఎస్‌బిఐ వద్ద ఘనంగా నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ దళిత సంక్షేమ సంఘం అద్యక్షులు జువ్వాల నూకరాజు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. అంబేడ్కర్ జయంతి వేడుకలకు మండలంలో గల దళిత సంఘ నాయకులు, అధికారులు, దళిత కుటుంభ సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన అన్నారు.

# బహుబలి ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం

## జెయింట్ వీల్ ఎక్కిన మంత్రి గంటాశ్రీనివారావు

విశాఖపట్నం : ఎయు ఇంజనీరింగ్ మైదానంలో ఏర్పాటు చేసిన రూట్ 360 బహుబలి ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించగా ఎగ్జిబిషన్‌లో రైడ్స్‌ను విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ప్రదర్శనలో వివిధ స్టాల్స్‌ను ఎయు వీసీ జి నాగేశ్వరావు , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ఎయు రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎయు వీసీ నాగేశ్వరావు జెయింట్ వీల్‌లో కాసేపు తిరిగి అందరిని అలరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరిని అకట్టుకునే విధంగా బహుబలి సెట్‌తో పెద్ద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా వుందన్నారు. బహుబలిలో ప్రతి సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్టు ఇక్కడ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. విశాఖలో ప్రతి ఏటా వేసవిలో ఎగ్జిబిషన్‌లు, హస్తకళలు ప్రదర్శనలు ఏర్పాటు చేయడం సాదారణం అన్నారు. చెట్లను కాపాడుకోవాలి నేచర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని





సందర్శకులలో అవగహన కల్పించాలనే లక్ష్యం మంచిదన్నారు. విశాఖ టూరిజం పరంగా అభివృద్ది చెందుతుందన్నారు. విశాఖలో ల్యాండ్ మార్క్ ప్రాజెక్టులు వున్నాయిని వివరించారు. ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ నుంచి ఎక్కువ మంది పర్యాటకులు వస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రదర్శన నిర్వహకులు దినేష్ వర్మ, రాజు, దివ్య వర్మ, జాకీర్, రవి వర్మ, లక్ష్మన్, తదితర్లు పాల్గోన్నారు. 60 రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో 100 స్టాల్స్ చేశారు. జెయింట్ వీల్, రివైలింగ్ టవర్, మేరీ గ్రాండ్ ,కప్ అండ్ సాసర్, ఎంజి రౌండ్, డ్రాగన్ ట్రైన్, ఫ్రీజ్ బి ,కొలంబస్ వంటి 22 రైడ్స్ ఏర్పాటు చేశామన్నారు. డబుల్ రేంజర్ 360 వంటి గేమ్స్ , చిన్నారుల రైడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయినడంలో అతిశయోక్తి లేదు. ఈ సారి కొత్తగా లవీంగ్ యువర్ పుట్ పేరిట పిష్ ట్రీట్‌మెంట్ ను ఏర్పాటు చేశారు.

## శ్రీలంక అధ్యక్షుడి కీలక నిర్ణయం

కొలంబొ: శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చేవారంలో జరగబోయే పార్లమెంట్ సమావేశాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయానికి గల కారణాలను మాత్రం ఎక్కడా అధికారికంగా వెల్లడించలేదు. శ్రీలంక రాజ్యాంగంలోని 73వ అధికరణ ప్రకారం 266/ 43 పేరుతో ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. 12వ తేదీ అర్ధరాత్రి నుంచి ఈ ప్రకటన అమల్లోకి వస్తుందని మే 18 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆ దేశ పార్లమెంట్ ఏప్రిల్ 19న సమావేశం కానుంది. ఇంతలో పార్లమెంట్ సమావేశాలను అకస్మాత్తుగా రద్దు చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

## క్షణాల్లో కూల్చేశారు

కాంటన్(అమెరికా): లేక్ బార్కిలీ బ్రిడ్జి.. అమెరికాలో ఉన్న దశాబ్దాల నాటి కాలానికి చెందిన వంతెనల్లో ఒకటి. కాంటన్ ప్రాంతంలో 1932లో నిర్మించిన ఈ వంతెనను పేలుడు పదార్థాలు ఉపయోగించి గురువారం పేల్చేశారు.

## నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ప్రధానం

### 10శాతం సాధించిన నారాయణ విద్యార్థి తిర్లంగి దుర్గా పోని ప్రసాద్



విశాఖపట్నం: నారాయణ ఎస్.వి. క్యాంపస్ యొక్క ఇంట్ రెండో సంవత్సరం యొక్క ఫలితాలలో నాకు 95 శాతం మార్కులు వచ్చాయని తిర్లంగి దుర్గ సోని ప్రసాద్ పేర్కొన్నాడు. నేను 10కి 10 పాయింట్లు సాధించానని తెలపడానికి ఎంతో గర్విస్తున్నాను. ఇందుకు నా తల్లి దండ్రులైన తిర్లంగి హరి, హేమావతి కృషి మరువలేనిదని, తల్లి దండ్రు లకు కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ముఖ్యంగా నారాయణ స్కూలు విద్యార్థులు తనను ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్ది ఎప్పటికప్పుడు నా చదువు విషయంలో అత్యంత శ్రద్ధచూపిస్తూ ఎక్కువ మార్కులు రావడానికి అత్యంత కృషి కనబరిచిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ప్రసాద్ తెలిపాడు.

భవిష్యత్తులో ఐఐటీలో చేరి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఐఐటిలోనే పిహెచ్‌డీ కూడా చేయగలనని తన భవిష్యత్తు విద్యు గురించి తెలిపాడు ఆ విద్యార్థి. అంతేకాకుండా శాస్త్రవేత్తగా మంచి పేరు తెచ్చుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తానని, ఇందుకు నా తల్లిదండ్రుల కృషి నిరంతరం ఉంటుందని విలేకరుల అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు తిర్లంగి దుర్గ సోని ప్రసాద్ తెలిపాడు.







# ప్రతి ఇంటికి నీటి కనక్షన్‌కు రూ. వేయి కోట్లు

## జిల్లా కలక్టర్ మరియు ఐటిడిఎ ఛైర్మన్ వివేక్ యాదవ్



విజయనగరం : జిల్లాలో తాగునీటికి సంబంధించి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ముఖ్యంగా సోలార్ పవర్ వినియోగించి నీటి సరఫరాను కొన్ని ప్రాంతాలకు అందిస్తున్నామని జిల్లా కలక్టర్ మరియు ఐటిడిఎ ఛైర్మన్ వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం 72వ పాలకవర్గ సమావేశం ఐటిడిఎ గిరిమిత్ర సమావేశం మందిరంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ప్రతి ఇంటికి నీటి కనక్షన్ అందించేందుకు వేయి కోట్ల రూపాయలతో ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలో భూగర్భ జలాలు బాగున్నాయని, అందువల్ల తాగునీటి సమస్య ఉండకపోవచ్చని వివరించారు. అదేవిధంగా సాగునీటి సమస్య పరిష్కారానికి జిల్లాలో 9 వేల ఎన్.టి.ఆర్ జలసిరి బోర్లను మంజూరు చేశామని అందులో ఐటిడిఎ పరిధిలో 1000 బోర్లు మంజూరు చేశామని తెలిపారు. గృహనిర్మాణానికి సంబంధించి అర్హులందరికి స్వంత ఇళ్లు ఉండాలన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి గృహనిర్మాణాలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తించి ఆ శాఖ అధికారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో విద్య, వైద్య పరంగా ఎటువంటి సమస్యలున్నా పర్శిరించడానికి ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చినందున సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఛైర్మన్ సభ్యులను కోరారు. విద్యార్థులు పాస్ కావడం ముఖ్యం కాదని, లెర్నింగ్ అవుట్‌కమ్‌పై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. అదేవిధంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి ప్రసవాలు ప్రోత్సహించాలని కోరారు. వైద్యరంగంలో మాతా శిశు మరణాలు తగ్గాలని, పౌష్టికాహారం అందించాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన నిరుద్యోగులకు గిరిజన యువ శిక్షణా కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మంజూరు చేసి వేతనదారులకు వేతనాన్ని అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ....సి.సి.రోడ్లు, అంగన్వాడీ, పంచాయితీ భవనాలు, శ్మశాన వాటికల నిర్మాణం, ఉద్యానవనాల పెంపకం తదితర పనులు మంజూరు చేశామని వాటిని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

**వాటర్ షెడ్ పనులపై విచారణ కమిటి:**

ఎన్.ఆర్.జి.ఎస్ క్రింద చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగాయని, నాణ్యతా, పారదర్శకతా లోపించాయని ఒక పాలకవర్గ సభ్యురాలు కలక్టర్ దృష్టికి తేగా జిల్లా అటవీ శాఖ అధికారి ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేసి నివేదిక అందించాలని డి.ఎఫ్.ఓను ఆదేశించారు.ఈ సమావేశంలో ఐటిడిఎ పి.ఓ డా.లక్ష్మీశ, ఎమ్ఎల్‌సి ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి ఎమ్మెల్యేలు బొబ్బిలి చిరంజీవులు, పాముల శ్రీపుష్పవాణి, ఐటిడిఎ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తుపాకి లైసెన్స్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

### *జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్*

విజయనగరం : తుపాకి లైసెన్స్‌లు నూతనంగా పొందేందుకు, పునరుద్దరణ కోసం ఈసేవ, మీసేవలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక తుపాకి నూతన లైసెన్స్‌కు రూ.1000లు, పునరుద్ధరణకు రూ.1500లు ఈసేవ, మీసేవలకు చెల్లించాలన్నారు. ఈనెల 11వ తేదీ నుండి మాన్యువల్ దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. రీ రిజిస్ట్రేషన్, అమ్మకం, కొనుగోలు, పేరు బదలాయింపు, ఆర్మ్ కేటగిరీ మార్పులకు మాత్రమే మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈసేవ, మీసేవల ద్వారా దాఖలు పరచిన దరఖాస్తులు జిల్లా రెవిన్యూ అధికారికి ఆన్‌లైన్ ద్వారా పంపబడునని, వారు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారికి ఎంక్వయిరీ నిమిత్తం పంపిస్తారన్నారు.

తదుపరి ఎస్పీ రిమార్కులు అనుసరించి కలెక్టర్ ఉత్తర్వుల మేరకు దరఖాస్తుదారునికి ఈసేవ, మీసేవల ద్వారా ఉత్తర్వులు పంపబడతాయని, ఆయా ఉత్తర్వులుదరఖాస్తుదారుడు పొందవచ్చన్నారు. ఈలైసెన్స్‌ల పునరుద్ధరణకు ఇవ్వబడిన దరఖాస్తుదారుడు తమయొక్క ఒరిజినల్ లైసెన్స్ కలెక్టర్ కార్యాలయానికి తీసుకువచ్చి సంబంధిత గుమస్తాకు దాఖలు పరిచిన నూతన పునరుద్దరణ ఎంట్రీలు వేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# చలివేంద్రం ఏర్పాటు




విజయనగరం : స్థానిక శ్రీపైడితల్లి అమ్మవారి దేవస్థానం శ్రీఅమ్మవారి చదురుగుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసింది. గత కొద్ది రోజులుగా వేసవి తాపానికి పలువురు భక్తులు ఇబ్బందులు పడుతున్నారని..అలాగే బాటసారులు కూడా దాహార్తితో వస్తున్నారని..వారి కోసం శుక్రవారం నుంచి ఈ ఏర్పాటు చేసామని దేవస్థానం సిబ్బంది తెలిపారు.

# వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణ



విజయనగరం : చంద్రబాబు నాయుడు, ఆయన అనుచరగణం అగ్రిగోల్డు ఆస్తులు కొనుగోలు చేస్తూ 30లక్షల మంది డిపాజిట్టు దారులను మోసగిస్తూ బాధితుల కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తున్నారని జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) ఆరోపించారు.శుక్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశములో ఆయన మాట్లాడారు.చంద్రబాబునాయుడుతో పాటు తనమంత్రి వర్గ సహచరుడు ప్రత్తిపాటి పుల్లారావులు అగ్రిగోల్డు ఆస్తులకు సంభంధించిన గుంటూరులోని హాయ్‌లాండ్, విశాఖలోని రుషికొండ తదితర ప్రాంతాలలో గల ఆస్తులను తన బందువులు పేరిట కొనుగోలు చేసారని ఆయన పేర్కొన్నారు.అగ్రి బాధితులు వారి కుటుంబ సభ్యులు వెరశి కోటి మంది జీవితాలను రోడ్డున పడేసి అగ్రిగోల్డు సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు తన ఢిల్లీ పర్యటనలో ఎక్సెల్ కంపెనీ ప్రతినిధులయిన సుభాష్‌జీ తదితరులను కలసి అగ్రిగోల్డుపై చర్చించలేదా అని ఆయన ప్రశ్నించారు.అగ్రిగోల్డు ఆస్తులు విషయంలో ఎక్సెల్ కంపెనీ కొత్త వాదన తెచ్చి ఆస్తులు కంటే అప్పులే అధికంగా ఉన్నందున అగ్రిఆస్తులు తీసుకోవడానికి నిరాకరించినట్లు ఎక్సెల్ కంపెనీ ప్రకటన చేయడం ఆశ్చర్యం కలిగిస్తుందని ఆయన అన్నారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వం సి.ఐ.డి.సంస్థల్డు అగ్రిగోల్డు అప్పులు కంటే ఆస్తుల విలువే అధికంగా ఉన్నందున బాధితులు భయపడనవసరం లేదని భరోసా ఇచ్చిన విష యాన్ని శ్రీనివాసరావు గుర్తు చేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
'e' Procurement Tender Notice No.06/2018-19/SE(W-II)/E.E-IVA/D.B/GVMC, Dt:12-04-2018
01. Number of Works : 8 Nos
02. Value of Works : Rs.1,09,15,112.00
03. Down Loading Starting Date : 13-04-2018 @ 5.00 PM
04. Down Loading End Date : 27-04-2018 @ 3.00 PM
05. Last date for submission of bids : 27-04-2018 @ 4.00 PM
06. Technical bid Opening Date : 27-04-2018 @ 5.00 PM
Note:For any other details required in respect of above tender notice, please contact E.E-IV before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.
For COMMISSIONER
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ
ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

### జూనియర్ కళాశాలకు ఇంటర్‌లో 56 శాతం ఉతీర్ణత

భీమునిపట్నంః స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జూనియర్ ఇంటర్ లో మొదటి సంవత్సరం ఇంటర్ 56 శాతం ఉతీర్ణత సాధించింది.

మొత్తం 263 మంది విద్యార్థులు పరిక్షలకు హాజరు కాగా 147మంది ఉతీర్ణత సాధించారు.

# 16న తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలు

విజయనగరం : కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీన తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం కాళీఘాట్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 16వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు తోటపాలెం గాయత్రి విద్యాసంస్థలులో ప్రముఖ రంగస్థల నటులు ఈపు విజయ్‌కుమార్ , పసుమర్తి సన్యాసిరావు, ఎం.వి.ఎస్.సుధాకర రావు, బి వి సుధాకర పట్నాయక్ , పిళ్లా రామప్రసాదరావు, డి.మొహినుద్దీన్, వై.రాజగోపాల్,.తెలికిచర్ల అనిల్‌కుమార్, బి.వి.ఎస్. కృష్ణమోహన్ గాంధీ,బత్తుల లక్ష్మి,ఎస్. సూర్యకుమారి, బి.పద్మశ్రీ, సి.హెచ్.మీనాకుమారి, పి.కనకమహాలక్ష్మీలను సత్కరించనున్నామని అన్నారు.

ఈ సమావేశంలో గేట్ అధ్యక్షులు గురాన అయ్యలు, తోటపాలెం గాయత్రి విద్యాసంస్థలు కరస్పాండెంట్ అల్లు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22వ జాతీయ లోక్ అదాలత్

విజయనగరం: జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 22వ తేదీన ఉదయం10 గంటలకు జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఉన్న న్యాయ సేవా సదన్ భవనం లోనిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి ఎం.శ్రీహరి తెలిపారు. దీనిలో మోటారు వాహనాల ప్రమాదాల కేసులు, బ్యాంకుల లావాదేవీల, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎస్.ఐ ఏక్టు, ఎక్సయిజు, కుటుంబ,కార్మిక, సివిల్‌కు సంబంధించి నకేసులు, ఇతర కేసులు పరిష్కరించబడునన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్ ముందుకు వచ్చి తమ కేసులు పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పు తుది తీర్పని, అప్పీలుకు వెళ్ళే అవకాశం లేదన్నారు. సమయాన్ని, డబ్బును వృధాచేసుకోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.

## ధైర్యలక్ష్మికి పంచామృతాభిషేకాలు

విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధైర్యలక్ష్మికి పంచామృతాభిషేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ధైర్యలక్ష్మీదేవికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, ప్రకాష్, సతీష్, భక్తులు పాల్గొన్నారు.

## యువతికి మానసిక, శారీరక ధృడత్వం అవసరం

విజయనగరం : ప్రస్తుత సామాజిక పరిస్థితి, వృత్తివిద్యా అవసరాల కోసం ప్రతి యువతికి మానసిక, శారీరక ధృడత్వం, ఆత్మరక్షణ పద్ధతులు అవసరమని మహారాజా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు అన్నారు. విద్యార్ధినులకు న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ద్వారా శిక్షణ పొంది, పోటీల్లో పతకాలు సాధించిన వారిని ఆయన అభినందించారు. మహిళా విభాగం సెక్రటరీ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థినులకు కాలేజీ యాజమాన్యం కలిగించే ప్రత్యేక సదుపాయాలను ఉపయోగించుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. డిస్ట్రిక్ట్ టైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ ప్రక్రియలో విద్యార్థినుల కఠిన శ్రమను ప్రశంసించారు. విద్యార్థినులు తాము సాధించిన స్వయం సమృద్ధి, ఆత్మవిశ్వాసం వలన మారిన తమ వ్యక్తిత్వం గురించి సంతోషం వ్యక్తం చేశారు.

## 14న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతోత్సవం

విజయనగరం : డా.బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు స్థానిక బాలాజీ జంక్షన్ వద్దనున్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం ఉదయం 10.15 గంటలకు ఆనంద గజపతి ఆడిటోరియంలో సభ నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత నాయకులు తదితరులు పాల్గొంటారన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రికార్డు సమయంలో ఇంటర్ ఫలితాలు

57 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో వేసిన కమిటీ సిఫార్సులననుసరించి ఈ ఏడాది నుండి గ్రేడింగ్ పద్ధతి ప్రవేశపెట్టామన్నారు. అయితే రెండవ సంవత్సరం విద్యార్థులకు మార్కులు ఇచ్చారని, వచ్చే సంవత్సరం నుండి సీనియర్ ఇంటర్‌కు కూడా గ్రేడింగ్ వుంటుందన్నారు. ఈ పర్యాయం ఆన్‌లైన్‌లో ప్రశ్నపత్రాలు ఇచ్చారని, అందరికీ బయోమెట్రిక్ అమలు చేశామని, సీసీ కెమెరాల ద్వారా పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. దీని మూలంగా మాల్ ప్రాక్టీస్ గణనీయంగా తగ్గిందన్నారు. మొదటి సారిగా పరీక్షా కేంద్రం గుర్తింపు కొరకు లొకేషన్ యాప్‌ను ప్రవేశపెట్టామన్నారు. పరీక్షా ఫలితాలను 45 వెబ్‌సైట్లలో అందరికీ అందుబాటులో వుంచామన్నారు. అనంతరం సీడీ పాస్‌వర్డ్‌ను విడుదల చేశారు. సప్లిమెంటరీ పరీక్షల ఫీజుకు ఏప్రిల్ 21 ఆఖరు తేదీ కాగా పరీక్ష మే 14న జరపనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎం.పీ. ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు లాలం భవానీ భాస్కర్, ఏ.యు. వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, విద్యా శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఉదయలక్ష్మి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, పల్లా శ్రీనివాస్, పీలా గోవింద సత్యనారాయణ, పంచకర్ల రమేష్ బాబు, ఆర్ఐఓ నగేష్ బాబు, డిఇఓ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## సకల మానవాళి శ్రేయస్సే విద్య పరమార్ధం

జరిగిందన్నారు. ప్రారంభంలో ఎం.వి.వి.ఎస్ మూర్తి, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌లు అందించిన రూ 20 లక్షల నిధులతో పాఠశాలకు నాంది పలికామన్నారు. ఇటీవల ఎంపీ కె.హరి బాబు అందించిన రూ 40 లక్షలతో అదనపు తరగతి గదులను నిర్మాణం పూర్తిచేసామన్నారు. ఐదు స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, 40 కంప్యూటర్లతో కంప్యూటర్ ప్రయోగశాల ఏర్పాటు చేసామన్నారు. లాభాపేక్ష లేకుండా పనిచేసే సేవా సంస్థగా తమ పాఠశాల నిలుస్తుందన్నారు. బోధనలో భాగంగా యోగాలను చేర్చామన్నారు.అడగకుండానే సహాయం అందించే వెంకయ్య నాయుడు అంటే తనకు ఎంతో గౌరవమన్నారు. వ్యక్తిత్వం అంటే పరమగౌరవమన్నారు.అనంతనం పాఠశాల తరపున ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడును సత్కరించారు.

కార్యక్రమంలో మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, సుజయ క్రిష్ణ రంగారావు, ఎంపీ కె.హరి బాబు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్, శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు, వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, జెసి సృజన తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు ఏపీలో అపార అవకాశాలు

కొత్త రాజధాని నిర్మాణానికి రైతులు ముందుకొచ్చి తమకు సమీకరణ విధానంలో భూములు ఎలా అందించిందీ టోనీ బ్లెయిర్‌కు చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల ఆకర్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వచ్చే 15, 20 ఏళ్ల పాటు 15 శాతం సుస్థిర వృద్ధి లక్ష్యాన్ని పెట్టుకుని పనిచేస్తున్న వైనం, ఫైబర్ కనెక్టివిటీ, ఆహారశుద్ధి రంగంలో ఏపీలో ఉన్న అపార అవకాశాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం 50 శాతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న ప్రతి కార్యక్రమం గురించి వివరంగా తెలుసుకునేందుకు బ్లెయిర్ ఆసక్తి కనబరిచారు. ఎప్పుడైనా భారతదేశం వెళ్లినప్పుడు ఏపీని తప్పకుండా సందర్శించాలని ఆనాటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ తనకు చెప్పిన సంగతిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సందర్శనకు వచ్చానని తెలిపారు. వాజ్‌పేయి ప్రేమ స్వభావాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. 1978 నుంచి 40 ఏళ్ల పాటు చంద్రబాబు రాజకీయాల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించడం ఎలా సాధ్యమైందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నూతన రాష్ట్రాభివృద్ధికి ఎటువంటి విజన్‌తో ముందుకెళ్తున్నారని చంద్రబాబును అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు, అమలవుతున్న కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరిచారు.

ప్రపంచవ్యాప్తంగా పాలన వ్యవస్థలో అమలు చేసే ఉత్తమ విధానాలపై బ్లెయిర్ నేతృత్వంలో పనిచేస్తున్న సంస్థ దృష్టి నిలిపింది. రియల్‌టైమ్ గవర్నెన్స్, కాంప్రహెన్సీవ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, విద్యుత్ సంస్కరణలు, సౌర, పవన విద్యుత్ విధానాలు, నూరుశాతం ఓడీఎఫ్, ఐవోటీ, డ్రోన్లు, అప్లికేషన్లతో వ్యవసాయ రంగానికి సాంకేతికత జోడింపు వంటి ప్రభుత్వం తీసుకున్న చర్యలను బ్లెయిర్‌కు చంద్రబాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని ఆహ్వానించారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఏపీ సందర్శనకు ఆసక్తి కనబరిచారు. భారత్‌లో ఇప్పటికే తమ సంస్థ 200 విద్యాలయాలతో కలిసి పనిచేస్తోందని.. ఏపీతోనూ కలిసి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ముందుగా తమ బృందాన్ని పంపించి తరువాత తాను వస్తానని టోనీ బ్లెయిర్ చంద్రబాబుకు తెలిపారు.

**గత అనుభవంతోనే అమరావతిని నిర్మిస్తున్నా**

హిందుస్థాన్ టైమ్స్-మింట్ ఆసియా లీడర్‌షిప్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

రాజధాని అమరావతి ప్రాంతంలో విశాలమైన రహదారులు, భూగర్భ జల వ్యవస్థ, మురుగునీటి పారుదల వ్యవస్థ, వరద నియంత్రణ వ్యవస్థ తదితర ఏర్పాట్లన్నీ ఒక్కొక్కటి పూర్తి చేస్తూ వస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ కన్సల్టెంట్లను నియమించుకుని రాజధాని ప్రణాళికలు, ఆకృతులు రూపొందించుకుంటున్నట్లు వెల్లడించారు.

**సింగపూర్ పర్యటనకు చంద్రబాబు బృందం**

హైదరాబాద్: హిందూస్థాన్ టైమ్స్-మింట్ ఆసియా లీడర్‌షిప్ సమ్మిట్-2018లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లనుంది. ప్రపంచ ప్రఖ్యాత వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థల సీఈవోలతో చంద్రబాబు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణం కానున్న సీఎం బృందం 14వ తేదీ ఉదయం విశాఖకు చేరుకుంటుంది. అక్కడి నుంచి అమరావతికి రానున్న చంద్రబాబు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

## మోదీ ఏం సమాధానం చెప్తారు?

ఇండియా గేట్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన సంగతి తెలిసిందే. మహిళలకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌తో ఈ ప్రదర్శన జరిగింది. ఈ కేసులపై స్పందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని తాజాగా రాహుల్ గాంధీ మరోసారి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఇచ్చిన ట్వీట్‌లో ప్రధాని మోదీకి ప్రశ్నలు సంధించారు.

మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, మీ మౌనం ఆమోద యోగ్యం కాదు.

మహిళలు, పిల్లలపై పెరుగుతున్న హింసాకాండ గురించి మీరు ఏమనుకుంటున్నారు? అత్యాచారాలు, హత్యల్లో నిందితులను ప్రభుత్వం ఎందుకు కాపాడుతోంది? భారతదేశం ఎదురు చూస్తోంది. మాట్లాడండి అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానం

కపూర్ ఈ అవార్డులను ప్రకటించారు. వివిధ విభాగాల్లో ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో తెలుగు చిత్రాలకూ స్థానం దక్కింది. యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి తెరకెక్కిన ఘాజీ చిత్రానికి ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు దక్కింది. బాహుబలి రెండో భాగానికి మూడు అవార్డులు దక్కాయి. బాహుబలి యాక్షన్ డైరెక్టర్‌కు బెస్ట్ యాక్షన్ డైరెక్టర్‌గా జ్యూరీ అవార్డు దక్కింది. బాహుబలి కంక్లూజన్‌కు బెస్ట్ స్పెషల్ ఎఫెక్ట్స్ కేటగిరిలో కూడా చోటు దక్కింది. ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా కూడా బాహుబలి-2 సత్తా చాటింది. జాతీయ అవార్డును సొంతం చేసుకున్న చలనచిత్రాలు ఇవే...

ఉత్తమ తెలుగు చిత్రం - ఘాజీ , ఉత్తమ బెంగాలీ చిత్రం- మయూరాక్షి
ఉత్తమ అస్సామీ చిత్రం- ఇషు , ఉత్తమ తమిళ చిత్రం - టూలెట్
ఉత్తమ గుజరాతీ చిత్రం- డీహెచ్‌హెచ్ , ఉత్తమ మలయాళ చిత్రం- తొండిముత్తళుం ద్రిక్‌సాక్షియుం
ఉత్తమ హిందీ చిత్రం- న్యూటన్ , ఉత్తమ కన్నడ చిత్రం- హెబ్బెట్టు రమక
దాదాసాహెబ్ పాల్కే అవార్డ్- వినోద్‌ఖన్నా , ఉత్తమ నటి-శ్రీదేవి (మామ్)
ఉత్తమ సంగీత దర్శకుడు- ఏఆర్ రెహమాన్ (కత్రు వెలియాదు)
ఉత్తమ ప్రాంతీయ భాషా చిత్రంగా లదాక్ , స్పెషల్ జ్యూరీ అవార్డ్ - నాగర్ కీర్తన్ (బెంగాలీ)
ఉత్తమ దర్శకుడు: జయరాజ్(భయానకం)(మలయాళం) , ఉత్తమ కథా చిత్రం: విలేజ్ రాక్‌స్టార్స్(అస్సామీ) , ఉత్తమ సినీ విమర్శకుడు- గిరిధర్ ఝూ
ఉత్తమ నృత్య దర్శకుడు- గణేష్ ఆచార్య (టాయ్‌లెట్ కీ ప్రేమ్ కథా) బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్- రామ్ రజాక్(నాగర్ కీర్తన్), బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్- సంతోష్ రాజన్(మలయాళం)
బెస్ట్ ఎడిటింగ్- రీమా దాస్ (అస్సామీ చిత్రం), బెస్ట్ ప్లేబ్యాక్ సింగర్- షాషా తిరుపతి
బెస్ట్ మేల్ ప్లేబ్యాక్ సింగర్: కేజే యేసుదాసు ఉత్తమ సహాయ నటి- దివ్యదత్త (ఇరాదా- హిందీ) ఉత్తమ సహాయ నటుడు- ఫహద్ ఫాజిల్ , ఉత్తమ సామాజిక చిత్రం- ఆలోరుక్కం
ఉత్తమ బాలనటుడు (భనితా దాస్- విలేజ్ రాక్‌స్టార్స్)

## అగ్రిగోల్డ్ కాదు.. బాబు గోల్డ్

1300 కోట్లు కేటేయిస్తే తప్పేముందని నిలదీశారు. బాధితులందరికీ న్యాయం జరుగుతుందని చెప్పి ఇప్పుడు మాట మార్చారని ఆయన విమర్శించారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలనే ఆలోచన కంటే, ఆస్తులు కొట్టేయలన్న ఆలోచనే తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబులో ఎక్కువగా కనిపిస్తోందని బొత్స సత్యనారాయణ దుయ్యబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందన్నారు. సింగపూర్ చంద్రబాబు ఎందుకు వెళ్లారో త్వరలోనే బయటపెడతామన్నారు. 20 లక్షల కుటుంబాలు రోడ్డున పడుతుంటే మీరు ఆస్తులు కూడ గట్టాలని చూస్తారా? అంటూ ఆయన విమర్శలు ఎక్కుపెట్టారు. ఈ మొత్తం వ్యవహారం మీద సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దొరికినంత దోచుకోవటమే అన్నట్లుగా టీడీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ముగ్గురు మంత్రులతో పాటు మరో 70 మంది అగ్రిగోల్డ్ ఆస్తులు కొన్నారని.. వాటితో పాటు చంద్రబాబు ఢిల్లీ రహస్య మంతనాలపై విచారణ జరపాలన్నారు. చంద్రబాబు లాలూచీ లేకుంటే, తెలుగుదేశం నేతలు బెదిరింకుంటే ఎస్సెల్ సంస్థ ఎందుకు తప్పుకుంటుందని బొత్స ప్రశ్నించారు.